

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే సాక్ష్యం

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 268 ఆదివారం 27 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేలో
ట్విన్ టన్నెల్స్

- 2 అడుగుల వెడల్పు - 32 అడుగుల ఎత్తు
- విజయవాడ-కడప-బెంగుళూరు ఎకనామిక్ కారిడార్‌ను కలుపుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా మీదుగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పనులు జెట్‌స్పీడ్‌లో జరుగుతున్నాయి
- ఇలాంటి అద్భుతమైన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేలో ట్విన్ టన్నెల్స్ మరో వండర్.

అమరావతి

విజయవాడ-కడప-బెంగుళూరు ఎకనామిక్ కారిడార్‌ను కలుపుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా మీదుగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పనులు జెట్‌స్పీడ్‌లో జరుగుతున్నాయి. ఇలాంటి అద్భుతమైన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేలో ట్విన్ టన్నెల్స్ మరో వండర్. - మిగతా3లో

ఈసీ ప్రకటనతో అపోహలకు
తెరపడింది

- ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలంటూ ప్రచారం
- ఢిల్లీలో కీలక సమావేశంతో క్లారిటీ ఇచ్చిన ఈసీ
- తమ మధ్య విభేదాలు లేవంటూ సంయుక్త ప్రకటన విడుదల
- సోషల్ మీడియాలో స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు
- రాజ్యాంగ సంస్థల సమగ్రతను, విశ్వసనీయతను గౌరవించాలని పిలుపు
- గెలుపోటములను హుందాగా స్వీకరించడమే నాయకత్వ లక్షణమని ఉద్ఘాటన



అమరావతి

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)లో కమిషనర్ల మధ్య విభేదాలు తలెత్తాయంటూ వచ్చిన వార్తలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఇవాళ ఓ కీలక సమావేశం సందర్భంగా ఈసీ ఇచ్చిన ఏకగ్రీవ ప్రకటనతో అన్ని అపోహలకు తెరపడిందని ఆయన పేర్కొన్నారు. మన రాజ్యాంగ సంస్థల సమగ్రతను, విశ్వసనీయతను ఈ ప్రకటన మరోసారి స్పష్టం చేసిందని ఎక్స్ వేదికగా శనివారం ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై నెలకొన్న వివాదం తాజాగా ఈసీ వివరణతో ముగిసిందని తెలిపారు.స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పును ప్రతిబింబిస్తాయని, - మిగతా3లో



ఫారం-6లో చట్ట, రాజ్యాంగ
విరుద్ధమైన మార్పులు

- సీఈసీ ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారు
- సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై కాంగ్రెస్ ఆగ్రహం
- ఫారం 6లో ఆయన చట్ట, రాజ్యాంగ విరుద్ధమైన మార్పులు చేశారని మండిపాటు
- ఓటరు నమోదు ప్రక్రియలో ఈసీ చేసిన మార్పులతో జెన్‌జీ ఓటర్లకు ఆటంకాలు ఏర్పడ్డాయని ఆరోపణలు

నాగాలాండ్‌లో
కల్తీ మద్యం కలకలం..

- రెండు రోజుల్లో 19 మంది మృతి
- ఘటనపై సిట్ దర్యాప్తు ప్రారంభం
- మద్యం నమూనాలు ఫోరెన్సిక్ పరీక్షలకు తరలింపు
- 19 మందిని అరెస్టు చేసిన పోలీసులు
- దాదాపు 3 వేల బాటిళ్ల స్వాధీనం
- అనుమానిత మద్యం సేవించొద్దని పోలీసుల హెచ్చరిక





'సర్' నోటీసులు.. అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత విచారణకు రానక్కర్లేదు

- నోటీసులు అందుకున్నవారు బీఎల్‌వోను కలవక్కర్లేదు.. బీఎల్‌వోలే ఓటర్లక ఇళ్లకు వస్తారు
- రాత్రి షెల్టర్లు, కార్మికులు, పేదలు, నిరాశ్రయుల కోసం డీఈవోలు సహాయ కేంద్రాలు, స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి
- ఎస్ఐఆర్ కాకుండా ఇతర సమయాల్లో సాధారణ నియమాల ప్రకారం ఫామ్‌లు వాడాలి
- ఈసీఐనెట్‌ను సీనియర్ డీఈసీ అధ్యక్షతన కమిటీ సమీక్షిస్తుంది
- ఎస్ఐఆర్ 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పూర్తయింది
- ఓటర్లు, యువకులు కంటిన్యుయస్ అప్‌డేషన్ ద్వారా పేరు చేర్చుకోవచ్చు

పరవాడ ఫార్మా కాలుష్యంపై
పవన్ కల్యాణ్ సీరియస్



- 95 కంపెనీలకు నోటీసులు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఫార్మాసిటీపై పీసీబీ చర్యలు
- సోషల్ మీడియా ఫిర్యాదు ఆధారంగా కాలుష్యంపై తనిఖీలు
- పరవాడలోని 95 ఫార్మా పరిశ్రమలకు షోకాజ్ నోటీసులు జారీ
- వ్యర్థాల నిర్వహణపై పరిశ్రమలకు కీలక దిద్దుబాటు చర్యల ఆదేశం

అమరావతి

సోషల్ మీడియాలో వచ్చిన ఒక ఫిర్యాదుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తక్షణమే స్పందించారు. ఆయన ఆదేశాలతో అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలోని 95 పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. శుద్ధి చేయని వ్యర్థాలను వర్షపు నీటి కాలువల్లోకి విడుదల చేస్తూ కాలుష్యానికి కారణమవుతున్నారన్న ఆరోపణలపై ఈ చర్యలు తీసుకుంది. వివరాల్లోకి వెళితే, పరవాడ ఫార్మాసిటీ సమీపంలోని డ్రెయిన్లలో - మిగతా3లో



పార్లమెంట్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంపీలకు మరింత సమయం ఇవ్వండి

- లోక్‌సభ స్పీకర్‌కు జితిన్ రామ్ మాంజీ లేఖ
- సభలో కీలక బిల్లులపై చర్చ జరిగే సమయంలో ఎస్సీ, ఎస్టీలకు అదనపు సమయం ఇవ్వాలన్న మాంజీ
- తమ సామాజిక వర్గానికి తగినంత సమయం అవసరమన్న మాంజీ
- తమ అభ్యర్థనను సీరియస్‌గా పరిగణించాలని విన్నపం

పేదలకు పట్టాభిషేకం



- ఈ నెల 30న చంద్రబాబు చేతుల మీదుగా పట్టాలు
- ఈ నెల 30న విజయవాడలో ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ
- 24,057 కుటుంబాలకు సంపూర్ణ యాజమాన్య హక్కులు
- రూ.9800 కోట్ల విలువైన భూములపై పేదలకు అధికారం
- దశాబ్దాల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వం
- 8 నియోజకవర్గాల్లోని లబ్దిదారులకు ప్రయోజనం

అమరావతి

పేదలకు పూర్తిస్థాయి యాజమాన్య హక్కులు కల్పించే బృహత్తర కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా నగరవాసులను వేధిస్తు న్న ఇళ్ల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కీలక ముందడుగు వేసింది. విశాఖపట్నంలో ఇటీవల విజయవంతంగా నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమ స్ఫూర్తితో, ఇప్పుడు విజయవాడలో భారీ ఎత్తున ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీకి సిద్ధమైంది. ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 24,057 కుటుంబాలకు సంపూర్ణ హక్కులతో కూడిన పట్టాలను అందించనున్నారు. విజయవాడలో ప్రతి ఎన్నికల్లోనూ ప్రధాన అజెండాగా మారుతున్న ఇళ్ల పట్టాల సమస్యకు కూటమి సర్కార్ చరమగీతం పాడుతోంది. దశాబ్దాల క్రితం అందించిన ఎన్టీఆర్ పట్టాలకు చట్టబద్ధత - మిగతా3లో

పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు

- ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?
- బంగారం కొనుగోళ్లు తగ్గించాలని భారతీయులకు ప్రధాని మోదీ మరోసారి పిలుపు
- విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసేందుకే ఈ విజ్ఞప్తి
- పండగల సీజన్‌లో ఈ పిలుపునకు స్పందనపై ఉత్కంఠ
- వినాయక చవితికి 15 శాతం మేర తగ్గిన బంగారం అమ్మకాలు
- పెట్టుబడికి భౌతిక బంగారం కన్నా ఈటీఎఫ్‌లు మేలంటున్న నిపుణులు



గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేలో ట్విన్ టన్నెల్స్

-మొదటిపేజీ తరువాయి

కనిగిరి మండలం వంగపాడు వద్ద కొండను తొలుస్తూ 350 మీటర్లు ఏర్పాటు చేస్తున్న రెండు సొరంగ మార్గాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 52 అడుగుల వెడల్పు 32 అడుగుల ఎత్తున టన్నెల్స్ నిర్మిస్తున్నారు. విజయవాడ వైపు వెళ్లే దారిలో 300 మీటర్లు, బెంగుళూరు వెళ్లే వైపు మార్గంలో వంద మీటర్ల మేర నిర్మాణం పూర్తయింది. పై గోడల నుంచి మట్టి పెళ్లలు విరిగి పడకుండా ఎప్పటికప్పుడు యంత్రాల సాయంతో కాంక్రీట్‌తో లైనింగ్ చేస్తున్నట్లు మేఘా కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అడవిలో కొండల నడుమ సొరంగ మార్గాలు కనువిందు చేస్తున్నాయి. ఈ ఎక్స్‌ప్రెస్ వే పూర్తయితే ఇప్పటివరకు 12 గంటలు పాటు పట్టే ప్రయాణ సమయం ఇకపై ఆరు గంటలు మాత్రమే పడుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే కనిగిరి ప్రాంతం పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

342.24 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే

అయితే బెంగళూరు నుంచి విజయవాడ వరకు నేరుగా వెళ్లేందుకు కొత్తగా ఎలాంటి ప్రత్యేక రోడ్డేమీ నిర్మించడం లేదు. బెంగళూరు నుంచి శ్రీసత్యసాయి జిల్లాలోని కొడికొండ చెక్‌పోస్ట్‌కు సమీపంలో గల కోడూరు వరకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బెంగళూరు-హైదరాబాద్ హైవేలో 110 కిలోమీటర్లు మేర ప్రయాణించాల్సి వస్తుంది. కోడూరు వద్ద యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే మొదలై, 343.24 కిలోమీటర్లు కొనసాగి ప్రకాశం జిల్లాలోని ముప్పవరం వద్ద చెన్నై-కోల్‌కతా రహదారిలో కలుస్తుంది. అక్కడి నుంచి చెన్నై-కోల్‌కతా రహదారిలో 115 కిలోమీటర్లు ప్రయాణించి విజయవాడకు చేరుకోవాలి. అంటే మధ్య 342.24 కిలోమీటర్లు గ్రీన్‌ఫీల్డ్ హైవే ఉంటుంది. దానికి అటూ ఇటూ ఇప్పుడున్న హైవేల్లో 225 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటోంది.

పనులు జరుగుతున్న తీరిది :



ఈ రహదారి శ్రీసత్యసాయి జిల్లాలో చిలమత్తూరు, గోరంట్ల, ఓడీసీ, పుట్టపర్తి, నల్లమాడ, ముదిగుబ్బ మీదుగా తలుపుల మండలంలోని నామాలగుండు వద్ద వైఎస్సార్ కడప జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ 75 కి.మీ.లో 60 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. పుట్టపర్తి మండలం సాతర్లపల్లి పరిధిలో కొండను తొలిచే పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. నల్లమాడ నుంచి మలకవేముల క్రాస్ వరకు 15 కి.మీ. మేర రహదారి పూర్తయింది. మలకవేముల క్రాస్ వద్ద రైల్వే బ్రిడ్జి పనులు కొనసాగుతున్నాయి. మలకవేముల క్రాస్ నుంచి కొండగట్టుపల్లి వరకు బీటీ లేయర్ వేస్తున్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో వేముల, పులివెందుల, ఎర్రగుంట్ల, కమలాపురం, చాపాడు, మైదుకూరు, పోరుమామిళ్ల మీదుగా ఈ హైవే వెళ్తోంది. కమలాపురం మండలం కంచెన్నగారిపల్లె వద్ద పెన్నా నదిపై, చాపాడు మండలం అల్లాడుపల్లి వద్ద కుందూ నదిపై భారీ వంతెనల నిర్మాణం, మిగిలిన ప్రాంతాల్లో రోడ్ల పనులు జరుగుతున్నాయి. ఈ జిల్లాలో కొన్నిచోట్ల భూసేకరణ సమస్యలతో పనులు జాప్యమవుతున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లా అత్యధికంగా 140 కి.మీ. ఉంది. సింగరాయకొండ నుంచి మైదుకూరు వైపు వెళ్లే ఎన్‌హెచ్-167బీ వద్ద ఇంటర్ ఛేంజ్ పనులు చేస్తున్నారు. మర్రిపూడి నుంచి సోమవరప్పాడు వరకు 13వ ప్యాకేజీలో పనులు చాలావరకు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్ట్‌లో 5.31 కి.మీ. మేర ఏడు సొరంగాలు నిర్మిస్తున్నారు. నెల్లూరు జిల్లా సీతారామపురం మండల సరిహద్దులోని 3.67 కి.మీ. పొడవైన సొరంగం ప్రాజెక్ట్‌లో అతి పెద్దది.

అంబటి రాంబాబును వెంటాడుతున్న ఈడీ..!

గుంటూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏపీ మద్యం రవాణా టెండర్ల కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయంలో జరిగే విచారణకు హాజరు కావాలని అధికారులు ఆయనకు స్పష్టం చేశారు.మద్యం రవాణా కేసులో అంబటి రాంబాబును విచారణ సెగ గట్టిగానే వెంటాడుతోంది. ఈ వ్యవహారంలో ఈడీ అధికారులు ఇప్పటివరకు ఆయనకు రెండుసార్లు నోటీసులు జారీ చేశారు. మొదటగా సెప్టెంబర్ 18న అంబటి రాంబాబుకు తొలిసారిగా ఈడీ నోటీసులు వెళ్లాయి. సెప్టెంబర్ 24న తమ ముందు హాజరుకావాలని అధికారులు అందులో పేర్కొన్నారు. అయితే ఆ సమయంలో తాను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని, పాత తేదీలతో ఉన్న నోటీసులు పంపారంటూ అంబటి రాంబాబు పేర్కొన్నారు.చట్టపరమైన సలహా తీసుకునేందుకు వీలుగా తనకు కొత్త నోటీసు ఇవ్వాలని ఆయన కోరారు. అంబటి రాంబాబు అభ్యర్థన మరియు మునుపటి గడువు ముగిసిన నేపథ్యంలో, ఈడీ అధికారులు సెప్టెంబర్ 24న మరోసారి నోటీసులు జారీ చేశారు. సెప్టెంబర్ 25న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు స్పష్టం చేశారు. మద్యం డిపోల నుండి షాపులకు మద్యం రవాణా చేసే కాంట్రాక్టును దక్కించుకున్న కొంతమంది వైఎస్సార్‌సీపీ నేతలతో మాజీ మంత్రికి అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే



ఆరోపణలు వచ్చాయి.ఒకవేళ విచారణ పేరిట ఈడీ కఠిన చర్యలు తీసుకోవడం గానీ, అరెస్టు చేయడం గానీ చేస్తే.. దాన్ని రాజకీయ కక్షసాధింపుగా చిత్రీకరించి విక్టిమ్ కార్డ్ ఉపయోగించాలనేది ఆయన ఆలోచనగా కనిపిస్తోంది. కేంద్రంలో ఉన్న పవర్, విచారణ సంస్థల వద్ద లభించిన దస్త్రాల ఆధారంగా చట్టపరంగా ముందుకెళ్తున్న ఈడీపై ఇలా రాజకీయ రంగు పూయడం ద్వారా కేసు తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, రాజ్యాంగబద్ధమైన కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరును, వారి వద్ద ఉన్న పక్కా మనీ-ట్రయల్ ఆధారాలను తక్కువ అంచనా వేయడం వల్లే అంబటి ఈ తరహా గేమ్స్ ఆడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఆరోగ్య నెపంతో సమయం దాటవేసే రాజకీయాలు ఎంతో కాలం నిలబడవు. బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ సాక్ష్యాలు, బినామీల వాంగ్మూలాలు ఇప్పటికే ఈడీ చేతిలో ఉన్నందున తప్పించుకునే ప్రయత్నాలు ఆయనకు మరిన్ని చిక్కులు తెచ్చిపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఈడీ బిగించే ఆర్థిక చక్రబంధం ముందు రాజకీయ ప్రదర్శనలు, ప్రెస్ మీట్లు పనిచేయవని, చట్టబద్ధమైన ప్రక్రియకు హాజరై తన తాను చెప్పే 90 ఎంఎల్ కథలు నిరూపించుకోకపోతే టెండర్ల నిబంధనలను ఉల్లంఘించి, ప్రభుత్వం నిర్దేశించిన రవాణా రేట్లను భారీగా పెంచడం ద్వారా కోట్ల రూపాయల నిధులు దారిమళ్లాయనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది. ఈ క్రమంలోనే గత కొన్ని సంవత్సరాలుగా జరిగిన వ్యక్తిగత బ్యాంక్ లావాదేవీల వివరాలు, ఆస్తుల పత్రాలతో సహా విచారణకు రావాలని ఈడీ అధికారులు అంబటి రాంబాబును ఆదేశించారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు కీలక వ్యక్తులను అరెస్ట్ చేసిన ఈడీ, అంబటి రాంబాబు విచారణ ద్వారా మరిన్ని కీలక రహస్యాలను ఛేదించాలని భావిస్తోంది.

ప్రతిష్టాత్మకంగా ఎన్నికలు తీసుకుంటున్న జనసేన

విశాఖపట్టణం : ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను జనసేనపార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, కూటమి భాగస్వామ్య పక్షాలతో పక్కా సమన్వయం కోసం ఐదుగురు సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏర్పాటు చేశారు. ఎన్నికల వేళ గ్రౌండ్ లెవెల్‌లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కా వ్యూహంతో ముందుకు వెళ్లేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారుఈ కొత్త కమిటీ ఇప్పటికే జనసేన పార్టీలో క్రియాశీలకంగా ఉన్న 14 మంది సభ్యుల ప్రధాన కమిటీతో కలిసి సంయుక్తంగా పని చేయనుంది. ఈ ఐదుగురు సభ్యుల కమిటీ రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించనుంది. వివిధ జిల్లాల్లో పార్టీ బలాబలాలు, డివిజన్లు మరియు స్థానిక సంస్థల వారీగా అభ్యర్థుల గెలుపు అవకాశాలు, పొత్తుల సమన్వయంలో ఎదురవుతున్న సవాళ్లపై లోతుగా అధ్యయనం చేసి ఈ ప్రత్యేక టీమ్ ఒక సమగ్ర నివేదికను సిద్ధం చేయనుంది.ఈ కమిటీలు క్షేత్రస్థాయి నుంచి సేకరించి సమర్పించే నివేదికల ఆధారంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. ఆ నివేదికల ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలు, సీట్ల సర్దుబాట్లపై పవన్ కల్యాణ్ క్యాడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల వేళ సీట్ల పంపకాలపై కూటమిలో అంతర్గత చర్చలు నడుస్తున్న తరుణంలో జనసేన ఈ ప్రత్యేక కమిటీని రంగంలోకి దించడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.స్థానిక సంస్థల ఎన్నికలు జనసేన పార్టీ నాయకత్వానికి ఒక సవాల్ గా మారాయి. ఇన్నాళ్లూ ఓపిక పట్టిన నేతలు ఎంతకాలం నుంచో ఈ ఎన్నికల కోసం కాచుక్కూర్చుని ఉన్నారు. పవన్ కల్యాణ్ పై అభిమానంతో పార్టీ జెండాను పట్టుకుని వదలకుండా పన్నెండేళ్ల నుంచి చేతబూనిన వారు ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేయాలని భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ కూడా సీట్ల షేరింగ్ లో



రాజీ పడబోమని చెప్పడం కొంత ఊరట నిచ్చే అంశమే. అయితే చివరకు సీట్ల షేరింగ్ విషయంలో పవన్ కల్యాణ్ కు పెద్ద సమస్య గా మారనుంది. సీట్ల షేరింగ్ ఎక్కువ అడిగితే వాటిని ఖచ్చితంగా గెలిపించుకోవాలి. తగ్గించుకుంటే ప్రత్యర్థులే కాకుండా సొంత పార్టీ నేతల నుంచి కూడా ప్యాకేజీ అంటూ కామెంట్స్ చేస్తారు. రాజీ పడకుండా.. రహదారి ఏంటి? అన్నదే పవన్ కల్యాణ్ ముందున్న ప్రశ్న. ఏ నిర్ణయమైనా పవన్ కల్యాణ్ కు ఈ ఎన్నికలు పెద్ద సమస్యగా మారాయని చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు విషయంలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చాలా స్పష్టమైన, దూకుడు వైఖరిని ప్రదర్శిస్తున్నారు. కాకినాడలో జరిగిన పార్టీ కీలక సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కూటమి రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీశాయి.ప్రపంచ పటాలు పరిశీలించండి 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీని కూటమిలోకి తెచ్చే క్రమంలో టీడీపీ అభ్యర్థన మేరకు జనసేన సీట్లు తగ్గించుకుంది. కానీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ సీట్లు తగ్గిస్తామంటే ఒప్పుకునేది లేదని పవన్ కళ్యాణ్ తేల్చి చెప్పారు. చేసిన త్యాగాలు చాలని, సీట్ల కేటాయింపులో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. స్నేహపూర్వక పోటీకైనా సిద్ధమని ప్రకటించడం ఇప్పుడు సరికొత్త రాజకీయాలకు తెరలేపినట్లయింది. పొత్తుల లెక్కల్లో భాగంగా ఎక్కడైనా స్థానిక నాయకత్వాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోతే, కొన్ని స్థానాల్లో స్నేహపూర్వక పోటీ కి వెడదామని క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. అంటే ఒకరకంగా టీడీపీకి పరోక్షంగా వార్నింగ్ ఇచ్చిన పవన్ కల్యాణ్ అదే సమయంలో స్థానికంగా కూటమి నేతల మధ్య సయోధ్యను కుదుర్చుకోవాల్సిన బాధ్యత మీదేనంటూ లోకల్ లీడర్లపై పవన్ నెట్టేయడం కూడా ఒక రకంగా చర్చకు దారి తీసింది. ఒకే వార్డులో కూటమిలోని రెండు పార్టీలు పోటీ పడాల్సి వచ్చినా వెనకడుగు వేయొద్దని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. అదే సమయంలో కూటమి ధర్మం పాటించాలని పిలుపు నిచ్చారు. గత ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని నిలబడిన గ్రౌండ్ లెవల్ కార్యకర్తలను, వీరమహిళలను ఈ ఎన్నికల ద్వారా బలోపేతం చేయాలనేది పవన్ ప్రధాన లక్ష్యం. 15 శాతం సీట్లు మాత్రమే జనసేనకు ఇస్తారంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు.వంద శాతం స్టయిక్ రేట్ లక్ష్యంగా పనిచేయాలని పార్టీకి బలమున్న ప్రతి చోటా అభ్యర్థులను నిలబెట్టాలని, అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే స్థానిక ఎన్నికల్లో కూడా 100 శాతం విజయాల రేటును నమోదు చేయాలనే వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు.ఎన్నికల సన్నద్ధత, వ్యూహాల కోసం ప్రత్యేక కమిటీని నియమించారు. ప్రచార కమిటీ బాధ్యతలను మంత్రి కందుల దుర్గేష్‌కు అప్పగించారు. మీరు అన్నట్లుగానే పవన్ కళ్యాణ్ తాజా స్పీచ్‌ను బట్టి చూస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తన ఆత్మగౌరవాన్ని, క్యాడర్ ప్రయోజనాలను పణంగా పెట్టి సీట్ల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే సూచనలు కనిపించడం లేదు. మరి చివరకు ఏం జరుగుతుందన్నది చూడాలి.

ఈసీ ప్రకటనతో అపోహలకు తెరపడింది

-మొదటిపేజీ తరువాయి

బలమైన ప్రజాస్వామ్యంలో గెలుపును, ఓటమిని సమానంగా, హుందాగా స్వీకరించడమే నిజమైన నాయకత్వ లక్షణమని హితవు పలికారు. రాజ్యాంగ సంస్థలను గౌరవించడం అత్యంత ముఖ్యమని, భారత ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం పార్టీలకు అతీతంగా నాయకులందరి ఉమ్మడి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.

సంయుక్త ప్రకటనతో వివాదానికి ముగింపు

కాగా, గత కొద్ది రోజులుగా తమ మధ్య తీవ్ర విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న ఊహాగానాలకు భారత ఎన్నికల సంఘం పూర్తిస్థాయి కమిషన్ శనివారం తెరదించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో సమావేశమయ్యారు. అనంతరం ముగ్గురూ కలిసి ఉన్న ఫోటోతో పాటు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. కమిషన్ అంతర్గత పనితీరు, ఓటర్ల జాబితా సవరణ, సాంకేతిక వ్యవస్థలపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

వివాదానికి నేపథ్యం ఇదే..

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన పలు నిర్ణయాలపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ సెప్టెంబర్ 23న ఓ ప్రముఖ ఆంగ్ల పత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సంఘం పనితీరుపై సందేహాలు వ్యక్తం చేస్తూ, మరింత పారదర్శకత అవసరమని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి కమిషన్ సంయుక్తంగా స్పందించి, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం 2025 జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను ముగ్గురు కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన ప్రకటనలో పేర్కొంది. ఆ తర్వాత కార్యక్రమ షెడ్యూళ్లను కూడా ఏకాభిప్రాయంతోనే విడుదల చేశామని తెలిపింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని గుర్తుచేసింది. నిర్ణయాలన్నీ సమష్టిగా, సంస్థాగత విధివిధానాలను అనుసరించే తీసుకుంటామని కమిషన్ స్పష్టం చేసింది.

పరవాడ ఫార్మా కాలుష్యంపై పవన్ కల్యాణ్ సీరియస్..


-మొదటిపేజీ తరువాయి

నల్లటి రంగులో, దుర్వాసనతో కూడిన నీరు ప్రవహిస్తున్నట్లు శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో పోస్ట్ అయింది. ఈ వీడియో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో, వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన పీసీబీ అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో రంగంలోకి దిగిన పీసీబీ అధికారులు, వీడియోలో కనిపించిన ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. నమూనాలను సేకరించి పరిశీలించగా, శుద్ధి చేయని వ్యర్థ జలాలు వర్షపు నీటి కాలువల్లోకి చేరుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. దీనికి బాధ్యులుగా ఫార్మాసిటీలోని మొత్తం 95 కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కేవలం నోటీసులు ఇవ్వడమే కాకుండా, కాలుష్య నివారణకు పలు కఠినమైన దిద్దుబాటు చర్యలను కూడా పీసీబీ తప్పనిసరి చేసింది. పరిశ్రమల ప్రాంగణంలోనే వర్షపు నీటిని నిల్వ చేయాలని, కలుషిత నీటిని బయటకు వదలరాదని స్పష్టం చేసింది. వ్యర్థాల నిర్వహణను డిజిటలైజ్ చేయాలని, తేదీ, సమయంతో సహా రికార్డ్ చేసే సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి ఫుటేజీని ఆరు నెలల పాటు భద్రపరచాలని సూచించింది. ఆన్‌లైన్ మానిటరింగ్ వ్యవస్థతో కూడిన స్క్రబ్బర్లను వాడాలని, పర్యావరణ అనుమతుల నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశాల్లో పేర్కొంది. నిర్దిష్ట సమయంలో సంతృప్తికరమైన సమాధానం ఇవ్వని, అక్రమంగా వ్యర్థాలను విడుదల చేస్తున్నట్లు తేలిన పరిశ్రమలపై పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పీసీబీ హెచ్చరించింది. తీసుకున్న చర్యలపై ఒక సమగ్ర నివేదికను ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపినట్లు అధికారులు తెలిపారు

విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం'

-మొదటిపేజీ తరువాయి

కల్పిస్తూ, వాటిపై లబ్దిదారులకు పూర్తి యాజమాన్య హక్కులను కట్టబెడుతోంది. ఈ



కార్యక్రమం ద్వారా సుమారు రూ. 9,800 కోట్ల విలువైన 617 ఎకరాల భూమిపై పేద, మధ్య తరగతి కుటుంబాలకు అధికారం లభించనుంది. దీనివల్ల ఒక్కో కుటుంబానికి సుమారు రూ. 40 లక్షల నుంచి రూ. 45 లక్షల వరకు లబ్ది చేకూరనుంది. ముఖ్యంగా, విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో కొండలపై ఇళ్లు నిర్మించు కున్న వారి చిరకాల స్వప్నం ఈ కార్యక్రమంతో నెరవేరబోతోంది. తమ ఇళ్లకు శాశ్వత భద్రత, భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కొండ ప్రాంత నివాసితులు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల జరిగిన జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశంలోనూ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ప్రతినిధులు ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రజల ఆకాం క్షలకు అనుగుణంగా ప్రభుత్వం వేగంగా స్పందించి, ఇప్పుడు 29.86 లక్షల చదరపు గజాల స్థలంపై లబ్దిదారులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తోంది. క్రమబద్ధీకరణ చేస్తున్న భూముల మార్కెట్ విలువ దాదాపు రూ. 24,297 కోట్లుగా ఉంటుందని అంచనా. ఈ పట్టాల పంపిణీ ద్వారా ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు, కృష్ణా జిల్లాలోని గన్నవరం సహా మొత్తం 8 నియోజకవర్గాల్లోని 15 మండలాల ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీలు 12,093, ఓసీలు 6,130, ఎస్సీలు 4,546, ముస్లిం బీసీలు 955, ఎస్టీలు 333 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ది పొందనున్నాయి.

నియోజకవర్గాల వారీగా లబ్దిదారుల సంఖ్య:

విజయవాడ (తూర్పు) - 7,990, విజయవాడ (పశ్చిమం) - 7,465, విజయవాడ (సెంట్రల్) - 5,815, గన్నవరం - 602, జగ్గయ్యపేట - 1,135, మైలవరం - 981 నందిగామ - 54 తిరువూరు - 15

కమల్ అమృత్ వాణి-268



సహనం సర్వదుఃఖేషు మనసః శక్తిరుచ్యతే।
క్షణికక్రోధముత్సృజ్య యః శమం యాతి స జయేత్॥

తాత్పర్యం. కష్టమైన పరిస్థితుల్లో మనసును నిలకడగా ఉంచడం గొప్ప శక్తి.
కోపం ఒక్క క్షణంలో పుడుతుంది,కానీ దాని ప్రభావం చాలా కాలం కొనసాగవచ్చు.ఆ సమయంలో వెంటనే స్పందించకుండా కొద్దిసేపు ఆలోచించడం ఎన్నో సమస్యలను నివారిస్తుంది. సహనం అంటే అన్యాయాన్ని భరించడం కాదు;సరైన సమయంలో సరైన విధంగా స్పందించే పరిపక్వత.తన భావోద్వేగాలను నియంత్రించగలిగినవాడు పరిస్థితులపై కూడా సమర్థంగా నియంత్రణ సాధించగలడు.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన పేర్ల శేషారెడ్డి





వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 26

వేముల గ్రామానికి చెందిన నరసింహులు వేల్పుల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి సోదరుడు పేర్ల శేషారెడ్డి నరసింహులు కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నరసింహులు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు



సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 26



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైఎస్ మనోహర్ రెడ్డి





పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 26

పులివెందుల మున్సిపాలిటీ వరిధిలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి శనివారం పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పెద్దరంగాపురం ఎస్సీ కాలనీలో త్రాగునీటి మోటార్ పనిచేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని, ఎంపీ సొంత నిధులతో మోటార్‌ను మరమ్మతు చేయించడం జరిగింది. దీంతో కాలనీ ప్రజలకు త్రాగునీటి సమస్య పరిష్కారమైంది. అదేవిధంగా యర్రగుడిపల్లి ప్రాంతంలో నెలకొన్న యూజీడీ సమస్యలపై సంబంధిత మున్సిపల్ అధికారులతో చర్చించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరిగుట్ట ఎస్సీ కాలనీలో త్రాగునీరు కలుషితమవుతున్న సమస్యను స్థానికులు మున్సిపల్ ఇంచార్జ్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అలాగే రెడ్డమ్మ బజార్, నగరిగుట్ట ప్రాంతాల్లో త్రాగునీరు సక్రమంగా రావడం లేదని స్థానిక ప్రజలు విన్నవించగా, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఇంచార్జ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పర్యటనలో పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, సీనియర్ నాయకులు కోడి రమణ, రమణారెడ్డి, కొల్లా భాస్కర్, మూర్తి, మస్తాన్, దేని, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల, మహిళల భద్రత, యాంటీ ర్యాగింగ్ పై అవగాహన

-లయోలా పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
-పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తమ రాజు
పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 26:

జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో పులివెందుల పోలీసులు లయోలా పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు, మహిళల భద్రత,రోడ్డు ప్రమాదాల నివారణ, యాంటీ ర్యాగింగ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.సైబర్ నేరగాళ్ల మోసపూరిత ఫోన్ కాల్స్, లింకులు,ఓటీపీ లు, బ్యాంకింగ్ వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు,బాలికల భద్రతకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని,అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112ను వినియోగించుకోవాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు



ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,హెల్మెట్ ధరించి,మితమైన వేగంతో వాహనాలు నడపాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలల్లో ర్యాగింగ్‌కు తావులేదని,ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థులు



క్రమశిక్షణతో,స్నేహభావంతో విద్యాభ్యాసం కొనసాగిస్తూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతే లక్ష్యంగా అడుగులు



-అధినాయకులు మరియు కార్యకర్తలతో మమేకమైన ఎంపీ అవినాష్ రెడ్డి
పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 26

కడప జిల్లా పరిధిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా అధినాయకులు మరియు కార్యకర్తలతో జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శనివారం సమాలోచనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా కడప లో జరిగిన "కోర్ కమిటి "సమావేశంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు



రవీంద్రనాథరెడ్డి, మైదుకూరు మాజీ శాసనసభ్యులు రఘురామిరెడ్డి మరియు ఇతర అన్ని నియోజకవర్గాల ఇంచార్జ్ లు, నాయకులు పాల్గొన్న కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రానున్న మున్సిపల్ మరియు స్థానిక ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు ప్రజల సమన్వయంతో పనిచేయాలని కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లి హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, కష్టించి పనిచేసే నాయకులకు మరియు కార్యకర్తలకు గుర్తింపునిస్తామని తెలియజేశారు.



అంతకుముందు ఇడుపులపాయ పంచాయతీ మారుతీనగర్ గ్రామానికి చెందిన యువకులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు, అలాగే తన నివాసం దగ్గరకు వచ్చిన ప్రజలను, కార్యకర్తల సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమాలలో గండి ఆంజనేయ ఆలయ మాజీ చైర్మన్ తేజ, స్థానిక నాయకులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతోనే హెచ్ఐవీ రహిత సమాజం సాధ్యం

-ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య
పులివెందుల,కదిలించే వార్త సెప్టెంబర్ 26:

సత్ప్రవర్తన, సరైన అవగాహన మరియు బాధ్యతాయుతమైన జీవన విధానంతోనే హెచ్ఐవీ రహిత సమాజ నిర్మాణం సాధ్యమని పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ విభాగం, కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విద్య, వైద్య, పర్యావరణ సామాజిక అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై సమాజంలో ఇంకా అనేక అపోహలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు యువత ముందుకు రావాలని సూచించారు. హెచ్ఐవీ వ్యాధి ఎలా వ్యాపిస్తుందో, ఎలా వ్యాపించదో ప్రతి ఒక్కరూ తెలుసుకోవడం అవసరమన్నారు. రక్త మార్పిడి, అసురక్షిత లైంగిక సంబంధాలు, కలుషిత సూదుల వినియోగం వంటి కారణాల వల్ల మాత్రమే హెచ్ఐవీ సోకుతుందని, సాధారణ సామాజిక సంబంధాల ద్వారా వ్యాపించదని వివరించారు. విద్యార్థులు తమ జీవితంలో మంచి విలువలు, క్రమశిక్షణ, సత్ప్రవర్తన అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడగలరని ఆయన అన్నారు. హెచ్ఐవీ బాధితులను చిన్నచూపు చూడకుండా, వారికి మానసికంగా అండగా నిలవాలని సూచించారు. అవసరమైతే ప్రభుత్వ



ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉన్న హెచ్ఐవీ పరీక్షలు, కౌన్సిలింగ్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్య అవగాహన, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలపై కూడా దృష్టి సారించాలని అన్నారు. సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ అనీత మాట్లాడుతూ యువతలో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, పరిసర ప్రజలకు కూడా హెచ్ఐవీ నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ఎన్ఎస్ కోఆర్డినేటర్ నాగేంద్రమ్మ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక స్పృహ పెంపొందించేందుకు నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం అవసరమన్నారు.



స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ, రక్తదానం, అవయవదానం, నేత్రదానం వంటి అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతలో సామాజిక బాధ్యత పెంపొందించడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు హెచ్ఐవీ నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకర జీవన విధానం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలపై ఆసక్తిగా ప్రశ్నలు అడిగి నిపుణుల నుంచి సమాధానాలు తెలుసుకున్నారు. కార్యక్రమం ముగింపులో అవగాహన ప్రతిజ్ఞ చేయించడంతో పాటు విద్యార్థులకు సమాచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ అరవింద్,రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులు, ఎన్ఎన్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు

విద్యార్థుల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యత

-అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి
తొండూరు కదిలించే వార్త సెప్టెంబర్ 26

పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలంలో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల హాస్టల్‌లో కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న వెంటనే, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. స్వస్థతకు గురైన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, స్వయంగా దగ్గరుండి వారిని అంబులెన్స్‌లో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, తక్షణమే మెరుగైన వైద్యం అందేలా వైద్యాధికారులకు సూచించారు. అనంతరం విద్యార్థులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, హాస్టల్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులతో సమీక్ష



నిర్వహించి, విద్యార్థులు అస్వస్థతకు గురైన కారణాలపై సమగ్రంగా ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేకుండా వైద్య సేవలు, ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని



హాస్టల్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అస్వస్థతకు గురైన ప్రతి విద్యార్థికి మెరుగైన వైద్యం, పూర్తి సహకారం అందేలా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అస్వస్థతకు గురైన విద్యార్థులందరూ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు

గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ 20 మంది విద్యార్థులకు అస్వస్థత

-బాధ్యులైన అధికారులపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలి
తొండూరు కదిలించే వార్త సెప్టెంబర్ 26

తొండూరులోని అంబేద్కర్ బాలికల గురుకుల శనివారం మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత దాదాపు 30 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురై చికిత్స కోసం తొండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ నిర్వహణపై పదేపదే ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెక్కినట్టు వ్యవహరించడం దారుణమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇటీవల బాత్రూంలో నిర్వహణ సరిలేదని ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు టీసీలు తీసుకొని హాస్టల్ వదిలి వెళ్ళిపోయారు ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్న అధికారుల పర్యవేక్షణ మాత్రం పూర్తిగా కొరబడింది అధికారులను అడుగుదామన్న అందుబాటులో ఉండరు ఉన్నవారు సరిగా సమాధానం చెప్పరు విద్యార్థుల తల్లిదండ్రులకు విలేకరులకు విద్యార్థి సంఘాలకు ప్రవేశం లేదని చెప్పి విద్యార్థుల ఆరోగ్యాలతో వారి జీవితాలతో చలగాటమాడుతున్న అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, దాదాపు 500 మంది పైగా విద్యార్థినిలు ఆశ్రయం



పొందుతున్న గురుకుల పాఠశాలలో కనీస సౌకర్యాలు బాత్రూంలు , మంచి త్రాగునీరు ,వరిశుభ్రమైన డైనింగ్, హాలు లాంటి వసతులు కూడా కల్పించలేని అధికారులు వారి వ్యక్తిగత గొడవలతో మాత్రం నిత్యం బిజీగా ఉంటున్నారని, పిల్లల భద్రతను గాలికి వదిలేసారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్న నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా బాధ్యులైన అధికారులపై విచారం జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మన్మోహన్ సింగ్ ఆర్థిక మాంత్రికుడు.. కారణజన్ముడు

-మాజీ ప్రధాని సేవలు చిరస్మరణీయం

-డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె సెప్టెంబరు 26 (కదిలించే వార్త):



భారత మాజీ ప్రధాని, పద్మవిభూషణ్ స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి విశేష సేవలందించిన విలక్షణ రాజకీయ నాయకుడని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. ఆయనను ఆర్థిక మాంత్రికుడు, కారణజన్ముడుగా అభివర్ణించారు.శనివారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ 94వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్‌గా, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు.“పదవులు ఆయనకు అలంకారం కాదు.. ఆయనే పదవులకు అలంకారం” అని తులసిరెడ్డి పేర్కొన్నారు. నిరాడంబరత, మౌనం, స్థితప్రజ్ఞత, పరిపాలనా దక్షత ఆయన ప్రత్యేకతలని అన్నారు.మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఉపాధి హామీ చట్టం, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, గృహహింస నిరోధక చట్టం వంటి పలు కీలక చట్టాలు అమల్లోకి వచ్చాయని తులసిరెడ్డి తెలిపారు. ఆధార్ వ్యవస్థ కూడా ఆయన ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభమైందన్నారు.1991లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొందని తులసిరెడ్డి పేర్కొన్నారు. విదేశీ మారక నిల్వలు అత్యంత తక్కువ స్థాయికి చేరిన క్లిష్ట పరిస్థితుల్లో సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల ద్వారా ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.ఆయన సేవలను పలువురు అంతర్జాతీయ నాయకులు ప్రశంసించారని, అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆయనను ‘గురూజీ’గా సంబోధించారని తులసిరెడ్డి పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ జీవితం యువతకు ఆదర్శం, స్ఫూర్తిదాయకమని అన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నకు అన్ని విధాలా అర్హుడని, కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న ప్రదానం చేయాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, జయశ్రీ, కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, వేంపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, బద్రీనాథ్, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

పురపాలక పరిధిలో ఓటర్ల జాబితా ప్రకటన

-అభ్యంతరాలు ఉంటే తెలపాలన్న మున్సిపల్ కమిషనర్ తనూజ

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 26



పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని 40 వార్డులకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మహిళా ఓటర్ల జాబితాలను పులివెందుల ప్రభుత్వ కార్యాలయంలో ప్రకటించడం జరిగిందని వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తమ దృష్టికి తేవాలని మున్సిపల్ కమిషనర్ తనూజ పేర్కొన్నారు. వీటిలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 40 వార్డులకు సంబంధించిన ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయం,రెవెన్యూ డివిజన్ కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయములలో ప్రజల సౌకర్యార్థంలో ప్రకటించడం జరిగింది. ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు మహిళా ఓటర్ల జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, వాటిని 28.09.2026 తేదీలోపు పులివెందుల మున్సిపల్ కమిషనరకి లిఖితపూర్వకంగా సమర్పించవలసిందిగా తెలియజేయడం జరిగింది. అదేవిధంగా, పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని 40 వార్డులకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు మరియు సూచనలు స్వీకరించేందుకు, పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా సదరు సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులచే తెలియజేయబడిన అభ్యంతరాలు మరియు



సూచనలను మున్సిపల్ కమిషనర్ వారు పరిశీలించి, నిబంధనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రతినిధులు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇడుపులపాయలో వైఎస్సార్‌సీపీలోకి పలువురు చేరిక

-స్థానిక సంస్థల ఎన్నికల వేళ టీడీపీకి షాక్.. మారుతినగర్‌లో రాజకీయ సమీకరణాల్లో మార్పు

వేంపల్లె సెప్టెంబరు 26 (కదిలించే వార్త):



స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఇడుపులపాయ పంచాయతీ పరిధిలోని మారుతినగర్‌లో రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. టీడీపీకి చెందిన పలువురు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.గండి ఆలయ మాజీ చైర్మన్ కావలి కృష్ణతేజ ఆధ్వర్యంలో టీడీపీని వీడి పలువురు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఇడుపులపాయలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.స్థానికంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో ఇడుపులపాయ వైఎస్సార్‌సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రావణ్‌కుమార్, పోతిరెడ్డి గోపీనాథ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ నియమించిన ఉద్యోగాలపై విచారణ జరిపించాలి

-ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

కడప సెప్టెంబర్ 26 కదిలించే వార్త

2019– 24 కాలంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియమించిన ఉద్యోగ నియామ కాలపై ఎంతో అవినీతి జరిగిందని వాటిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీఎస్సీ 2025లో కూటమి ప్రభుత్వం నియమించిన ఉద్యోగాల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని తెలిపారు కానీ 2019 2024 మధ్యలో జగన్మోహన్ రెడ్డి నియమించిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగాల్లో 500 కోట్ల రూపాయలు లంచాల రూపంలో చేతులు మారాయని తెలిపారు. ఒక్కొక్క ఉద్యోగానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు ఐదు నుంచి పది లక్షల రూపాయలు తీసుకున్నారని తెలిపారు. సిగరెట్ ప్యాకెట్ పై, చిత్తు కాగితాలపై రాసి రికమండే చేసిన వారందరికీ ఉద్యోగాలు కల్పించారు అన్నారు. 3400 మంది వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు కల్పించాలని తెలిపారు. తాడు ఆట, రంగవల్లి, ఆడిన మహిళలకు స్పోర్ట్స్ కోటాలో 34 ఉద్యోగాలు కల్పించారు. యూత్ గేమ్స్ ఆడిన వారికి 184 ఉద్యోగాలు కల్పించారు. ఇంటర్ లోపు గేమ్స్ జరిగితే ఆటలు ఆడుకున్న పాటిస్పేట్ చేశారని 320 మందికి ఉద్యోగాలు కల్పించారు. వీరందరికీ ఉద్యోగ నియామక పత్రాలు ఉండాలి. శాప్ దగ్గర ఎలాంటి పత్రాలు లేవని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జ్యోతి సంకల్పించుకొని ఈ ఉద్యోగ నియామకాలపై జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ప్రభుత్వం జోక్యం కల్పించుకోలేని



స్థితిలో ఉంటే కోర్టును ఆశ్రయించి నిజానిజాలు బయటకు తెచ్చి నష్టపోయిన వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విషనరీస్ చైర్మన్ యాటగిరి రాం ప్రసాద్. గోవర్ధన్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, పాల్గొన్నారు.

కుందుర్పి మండల కేంద్రంలో వెలిసిన గ్రామ దేవత కుందుర్పమ్మ 11వ హరిత గిరప్రదర్శనకు పాల్గొన్న ఎమ్మెల్యే అమిలేని సురేంద్రబాబు

సెప్టెంబర్ 26 కదిలించే వార్త



గ్రామస్థులు, పెద్దల సహకారంతో కుదుర్పమ్మ గిరి ప్రదక్షిణను ప్రసిద్ధి చెందేలా చూద్దాం..ఎమ్మెల్యే అమిలినేనిలి ఘనంగా కుందుర్పమ్మ(శివపురి) 11వ హరిత గిరిప్రదక్షిణ ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని పదేళ్లు అందరం కష్టపడితే అభివృద్ధి సాధ్యమవుతుంది.. చెట్లు అనేవి ప్రతి ఒక్కరికి అత్యవసరం అభివృద్ధి చెందే వరకు మీకు తోడుగా ఉంటా రాబోయే మూడు లేదా నాలుగేళ్లలో రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గం మారుతుంది పాఠశాలలు, రోడ్లు, పరిశ్రమలతో పాటు బీటీపీ పూర్తి చేసి నీళ్లు తీసుకువచ్చి సస్యశ్యామలం చేస్తాం గ్రామస్థులు, గ్రామ పెద్దలు, హరిత ప్రేమికులు, పర్యావరణ పరిరక్షకులతో కలసి ఆంధ్రా అరుణాచలం కుందుర్పమ్మ (శివపురి) గిరి ప్రదక్షిణను మరింత అభివృద్ధి చేసుకుని దేశంలో పేరుగాంచేలా తయారు చేసుకుందామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పేర్కొన్నారు.నేడు కుందుర్పి మండల కేంద్రంలోని కుందుర్పమ్మ(శివపురి) 11వ హరిత గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు ముఖ్యఅతిథులుగా పాల్గొనగ అతిథులుగా కర్నూలు రేంజ్ హోమ్ గార్డ్స్ ఎస్పీ హనుమంతు, ప్రకృతి ప్రేమికుడు భాస్కర్ నాయుడు, లెనిన్ బాబు, ఎన్జీవో డాక్టర్ మాధవి, కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొని 11వ హరిత గిరి ప్రదక్షిణను జ్యోతి వెలిగించి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ పదేళ్ల పాటు అందరం కష్టపడితే మన నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి చెందుతుందని, ప్రతి వ్యక్తికి చెట్టు అనేది చాలా అవసరమని అలాంటి చెట్లను ప్రతి ఒక్కరు నాటి వాటిని రక్షించాలని, అలాగే ఈ గిరి ప్రదక్షిణను అందరం కలసి ముందుకు తీసుకెలితే మన నియోజకవర్గానికి కూడా పేరు వస్తుందని, గిరి ప్రదక్షిణ జరిగే కొండ చుట్టూ ఎలా అభివృద్ధి చేయాలో కమిటీ సభ్యులు పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుందామని, మన కుందుర్పి మండలంలో అనేకమైన శివాలయాలు, అమ్మవారి ఆలయాలు ఉన్నాయని ప్రతి ఆలయంలో కూడా నిత్య పూజలు చేసేందుకు పూజారులు ఉండటంతో భక్తి భావం ఎక్కువగా ఉందన్నారు..మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పార్టీలకు అతీతంగా కలసి పనిచేస్తేనే సాధ్యమవుతుందని, కుందుర్పమ్మ ఆలయం చుట్టు ప్రహారి గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని, నాకు వచ్చే వేతనం ఇప్పటి వరకు వాడుకోలేదని అభివృద్ధి కార్యక్రమాలకు



ఉపయోగిస్తానని తెలిపారు..2019–2024 మధ్య వైనీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు సంబంధించి సరైన రికార్డ్స్ లేకపోవడం, కనీసం వాటిని సరి చేయకపోవడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు సంబంధించిన వాటిని సరి చేసి రైతులకు వరిహారం వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందుకోసమే రెండేళ్ల సమయం పట్టిందని కానీ మా ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశారని వచ్చే 2028 మార్చి నాటికి బీటీపీ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని తెలిపారని, అక్టోబర్ 2న మదనపల్లెలో మన దశ, దిశా మారబోయే రోజని ఆరోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి చేతుల మీదుగా హార్టికల్చర్ నిధుల ద్వారా వివిధ అభివృద్ధి పథకాలు ప్రారంభం కాబోతున్నాయని హార్టికల్చర్ నిధులను కేంద్ర ప్రభుత్వం 40 వేలకోట్లు ఇస్తుంటే ప్రపంచ బ్యాంకు ద్వారా 60 వేలకోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ కోసం ఖర్చు చేస్తారని తెలిపారు..గిరి ప్రదక్షిణ కోసం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు 25,000 రూపాయలను అందజేశారు..

పలు పోలింగ్ కేంద్రాలపై వైకాపా నేతల అభ్యంతరాలు

-అభ్యంతరాలను పరిశీలించాలంటూ మున్సిపల్ కమిషనర్ కి వినతి



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 26

పులివెందుల పురపాలక పరిధిలో పలు పోలింగ్ కేంద్రాలపై వైకాపా నేతలు అభ్యంతరాలను తెలియజేస్తూ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నించాలని మున్సిపల్ కమిషనర్ తనుజాకి వినతిపత్రం అందించారు. పులివెందుల పురపాలక ఎన్నికల నేపథ్యం లో జరిగిన ఆల్ పార్టీ మీటింగ్ లో పులివెందుల పురపాలక సంఘంలో కొత్తగా ఏర్పడిన 40 వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల చేయడంతో వాటిలో అభ్యంతరాలు ఉన్నాయని వైకాపా మాజీ కౌన్సిలర్, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, వైకాపా నాయకులు చంద్రమౌళి , శివ తెలిపారు. ఈమేరకు 4 , 13, 19వ, 23,34 వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కును ఉపయోగించుకునేందుకు ఇబ్బందులకు గురవుతారని అభ్యంతరం వ్యక్తం చేశారు. వాటిని పునఃపరిశీలించి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, వైకాపా ఐటీ విభాగం అధ్యక్షులు శివ రాయల్ కమిషనర్ తనూజ కు వినతి వత్రం ఇచ్చి కోరారుం

గండి ఆలయంలో లడ్డూ ధర రూ.60

-ముడిసరుకుల ధరలు, తయారీ వ్యయం పెరగడంతో నిర్ణయం: ఈవో సి. విశ్వనాథ్

గండి సెప్టెంబరు 26 (కదిలించే వార్త):



ప్రసిద్ధ గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో భక్తులకు విక్రయించే 200 గ్రాముల లడ్డూ ప్రసాదం ధరను రూ. 50 నుంచి రూ. 60కి పెంచినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సి. విశ్వనాథ్ తెలిపారు.లడ్డూ తయారీకి వినియోగించే ఆవు నెయ్యి, వంచదార, శనగపప్పు తదితర ముడిసరుకుల ధరలు పెరగడంతోపాటు తయారీ వ్యయం కూడా గణనీయంగా పెరిగిందని ఈవో తెలిపారు. పాత ధరకే లడ్డూ ప్రసాదాన్ని విక్రయించడం వల్ల దేవస్థానంపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. భక్తులకు నాణ్యమైన ప్రసాదాన్ని నిరంతరాయంగా అందించేందుకు ధరను సవరించినట్లు వివరించారు.లడ్డూ ప్రసాదం ధర పెంపుపై భక్తులు, ప్రజల నుంచి ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే ఏడు రోజుల్లోగా గండి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో తెలియజేయాలని ఈవో సి. విశ్వనాథ్ కోరారు. ఆలయ చైర్మన్ కే. వెంకట సుబ్బయ్యతో కలిసి ఈ మేరకు ప్రకటన విడుదల చేసినట్లు తెలిపారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం

-ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన



వేంపల్లె సెప్టెంబరు 26 (కదిలించే వార్త):

ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో కెమికల్ ఇంజినీరింగ్ విభాగం గ్రీన్ క్లబ్, ఎన్ఎస్ఎస్యూనిట్--4 సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం--2026ను శనివారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్--4 ప్రోగ్రామ్ ఆఫీసర్ కోటేశ్వరి మార్గదర్శకత్వంలో కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, ప్రకృతి వనరులను సంరక్షించడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. మొక్కలను సంరక్షించడం, కాలుష్యాన్ని నియంత్రించడం, పర్యావరణహిత జీవన విధానాలను పాటించాలని ప్రతిజ్ఞ చేశారు.ఇప్పటికే చేపట్టిన 100 మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా కెమికల్ ఇంజినీరింగ్ విభాగం పరిసరాల్లో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను నిరంతరం సంరక్షిస్తూ వాటి పెరుగుదలను పర్యవేక్షించాలని నిర్ణయించారు.కార్యక్రమంలో కెమికల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలని, ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని నిర్వాహకులు పేర్కొన్నారు.“పర్యావరణ పరిరక్షణ--మనందరి బాధ్యత.. పచ్చదనం--ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది” అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

నామకరణ మహోత్సవంలో పాల్గొన్న తులసిరెడ్డి

-శివాలయంలో ఘనంగా చిన్నారి నామకరణ వేడుక

వేంపల్లె సెప్టెంబరు 26 (కదిలించే వార్త):



శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం వంకపల్లి గ్రామానికి చెందిన గజ్జల దీపక్‌కుమార్‌రెడ్డి, శిరీష దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవం శనివారం వేంపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో ఘనంగా నిర్వహించారు.శివాలయ అర్చకులు ప్రసాద్‌శర్మ శాస్త్రోక్తంగా నామకరణ కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారికి ‘ఈప్సితారెడ్డి’ అని నామకరణం చేశారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.కార్యక్రమంలో చిన్నారి కుటుంబ సభ్యులు చెన్న కృష్ణారెడ్డి, శివమ్మ, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, తోపిరెడ్డి పవన్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీదేవి, సుజాత, షణ్ముఖరెడ్డి, నెరిషారెడ్డి, జయమ్మ, బుడ్డారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా

-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి



కడప, సెప్టెంబర్ 26: కదిలించే వార్త

మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డా. మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలను కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు మన్మోహన్ సింగ్ అందించిన సేవలను స్మరించుకున్నారు. 1991లో కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆర్థిక సంస్కరణల్లో కీలక పాత్ర పోషించారని, 2004 నుంచి 2014 వరకు రెండు పర్యాయాలు ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. ఆయన నిరాడంబరత, ఆర్థిక పరిజ్ఞానం, ప్రజాసేవను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

కడప మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని వినతి

-మాజీ డిప్యూటీ మేయర్ ఆరిపుల్లా



కడప, సెప్టెంబర్ 26: కదిలించే వార్త

కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితను కడప మాజీ డిప్యూటీ మేయర్ బి. అరిపుల్లా మర్యాదపూర్వకంగా కలిశారు. కడప ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో జరిగిన ఈ భేటీలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కడప మేయర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ వినతిపత్రంతో పాటు తన బయోడేటాను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ అరిపుల్లా సమర్పించిన బయోడేటాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు

కడప మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని వినతి

-మాజీ డిప్యూటీ మేయర్ ఆరిపుల్లా



కడప, సెప్టెంబర్ 26: కదిలించే వార్త

కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితను కడప మాజీ డిప్యూటీ మేయర్ బి. అరిపుల్లా మర్యాదపూర్వకంగా కలిశారు. కడప ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో జరిగిన ఈ భేటీలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కడప మేయర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ వినతిపత్రంతో పాటు తన బయోడేటాను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ అరిపుల్లా సమర్పించిన బయోడేటాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు

విద్యార్థి, యువజన సమస్యలపై ఉద్యమాలు ఉధృతం

-పిఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా కన్నెలూరు శంకర్ ఎన్నిక



కడప, సెప్టెంబర్ 26: కదిలించే వార్త

విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో ఐక్య ఉద్యమాలు చేపడతామని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్‌వైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కన్నెలూరు శంకర్ తెలిపారు. కడపలో జరిగిన పిఆర్ఎస్‌వైఎఫ్ తొలి రాష్ట్ర మహాసభల్లో 27 మందితో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కన్నెలూరు శంకర్ ఎన్నిక కాగా, ఓ. నాగేంద్రబాబు, రఘునాథ్, సాయినాథ్ రెడ్డి, హరికృష్ణరెడ్డిలు రాష్ట్ర కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని మహాసభలు డిమాండ్ చేశాయి. పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, సెయిల్ ఆధ్వర్యంలో కడప ఉక్కు పరిశ్రమను పూర్తి చేయాలని కోరారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించి మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని, జీవో నంబర్ 77ను రద్దు చేయాలని, మెడికల్ కళాశాలల పీపీపీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే నిర్వహించాలని తీర్మానించారు. విజయవాడ--కడప--బెంగళూరు రైల్వే లైన్‌ను పూర్తి చేయాలని కూడా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు, జిల్లా నాయకులు వెంకటప్రసాద్, జయసింహ, అంజాద్, స్వాతిక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర ప్లీనరీకి ముస్తాబైన కడప

కడప, సెప్టెంబర్ 26: కదిలించే వార్త



సీపీఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలకు కడప నగరం ముస్తాబైంది. ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ప్లీనరీ సమావేశాల కోసం నగరంలోని ప్రధాన కూడళ్లలో తోరణాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జిల్లా పార్టీ శ్రేణులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. ఈ సమావేశాలకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శులు కె. రామకృష్ణ, వల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్యతో పాటు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారు. రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య సొంత జిల్లా కడప కావడంతో ప్లీనరీ ఏర్పాట్లను జిల్లా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ సందర్భంగా ఈ నెల 28న కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ నుంచి కళాక్షేత్రం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి, అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిణామాలతో పాటు విద్యార్థి, యువజన, కార్మిక, మహిళ, మైనార్టీ, దళిత, గిరిజన, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల సమస్యలు, ఎల్‌నినో ప్రభావం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ప్లీనరీలో చర్చించి భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

మద్యం దుకాణాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

-ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చెన్నారెడ్డి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 26

2026-2027 సంవత్సరానికి గాను పులివెందుల నియోజకవర్గ పరిధిలో మద్యం దుకాణాల నిర్వహణకు దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతోందని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. శనివారం పత్రికలకు అందించినటువంటి సమాచారం మేరకు పులివెందుల ప్రొవిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఓపెన్ క్యాటగిరి నందు మున్సిపాలిటీ పరిధిలో4, లింగాల మండలం 1, మరియు అదే విధంగా గీత కార్మికుల కులాల వారికి చక్రాయపేట మండలం నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతోందని ఆసక్తి గలవారు 01-10-2026 రాత్రి 12 గంటల వరకు ఆన్లైన్ ద్వారా కానీ మరియు ఆఫ్లైన్ ద్వారా కానీ దరఖాస్తులను స్వీకరించబడినని ఆసక్తి గలవారు 3లక్షల రూపాయలు దరఖాస్తు ఫీజు, మరియు ఒక వెయ్యి రూపాయలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోగలరని, ఒక అభ్యర్థి ఒకే షాపుకు సంబంధించి ఎన్నైనా దరఖాస్తు చేసుకోవచ్చని మరియు వేరువేరు షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చని మిగిలిన వివరాలకు సందేహాలు నివృత్తికి స్థానిక ఎక్సైజ్ కార్యాలయం నందు సంప్రదించగలరని పత్రికాముకంగా తెలియజేశారు.

కవి రచయిత నాటక కర్త పాత్రికేయుడు సంఘసంస్కర్త విద్యావేత్త కళా ప్రపూర్ణ శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహారావు పంతులు గారి 159 వ జయంతి

తిరుపతి కదిలించే వార్త 26 సెప్టెంబర్



తిరుపతిలో రాముల వారి దక్షిణ మాడ వీధిలోని చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం వద్ద చిలకమర్తి వారి చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. వారు ఎన్నో హాస్య భరితమైనటువంటి నాటకాలు రచించి 19వ శతాబ్దంలోని ఆల్ ఇండియా రేడియోలో ధారావాహికంగా ప్రదర్శించబ డిన టువంటి గణపతినాటకం బహు ప్రజాధరణ పొందినది వారిది సహజసిద్ధమైన హాస్యంతో నాటకాలు రచించి ఎందరో చిన్నారులకు తన పద్యాలు చక్కని గేయాలు అందించినటువంటి మహానీయుడు కళా ప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు అని చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపినాథ్ అన్నారు ఈ కార్యక్రమంలో చిగోరా ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పెరియ స్వామి రామ్ కుమార్, తిరువతి బ్రాహ్మణ కోవరేటివ్ బ్యాంక్ మేనేజర్ గుర్తి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కుమార్ డి లీలావతి అవర్ణతదితరులు పాల్గొని చిలకమర్తి వారి చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి సమర్పించారు

పెద్దరంగాపురంలో ప్రజా సమస్యలపై మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి దృష్టి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 26

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి శనివారం పర్యటించి స్థానిక ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దరంగాపురం ఎస్సీ కాలనీలో తాగునీటి మోటార్ పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి ఎంపీ సొంత నిధులతో మోటార్‌ను మరమ్మతు చేయించారు. దీంతో ఎస్సీ కాలనీ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారమై ఉపశమనం లభించింది. అదేవిధంగా ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రోడ్లపై పేరుకుపోయిన చెత్త, బురద కుప్పలను జేసీబీ సహాయంతో తొలగించే చర్యలు చేపట్టారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వైఎస్ మనోహర్ రెడ్డి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని, వాటి పరిష్కారానికి అందుబాటులో ఉంటామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, కిషోర్, నాగేశ్వర రెడ్డి, వెంగళ రెడ్డి, బీసీ విభాగం అధ్యక్షుడు రాజేష్‌తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల ప్రాణాలతో ఆడుకొంటున్న అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,



-కాంట్రాక్టర్ ల పై చర్యలు తీసుకోవాలి...

-ఆసుపత్రి లో చికిత్సపొందుతున్న 20మంది విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి.

-కల్తీ ఆహారం తోనే విద్యార్థులు అశ్వస్థత...

-దినేష్, AISP జిల్లా అధ్యక్షులు డిమాండ్

తొండూరు కదిలించే వార్త సెప్టెంబర్ 26

తొండూరులోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో భోజనం చేసిన అనంతరం సుమారు 20 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందడం దారుణం అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దినేష్ అన్నారు. గురుకుల పాఠశాలలో ఆహారమే కాకుండా,తాగునీరు, బాత్రూంలు, పారిశుధ్యం వంటి సమస్యలపై విద్యార్థులు, తల్లిదండ్రులు గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోకపోవడం లేదన్నారు.



బాత్రూంల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో కొంతమంది విద్యార్థులు పాఠశాలను విడిచి వెళ్లిన పరిస్థితులు కూడా ఉన్నాయని తెలిపాం

పూర్ణాహుతితో వైభవంగా ముగిసిన శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 26 సెప్టెంబర్

తిరుచానూరులో శాస్త్రోక్తంగా మహాపూర్ణాహుతి, శాంతి హోమం, కుంభప్రోక్షణ తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మూడు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ అమ్మవారి పవిత్రోత్సవాలు శనివారం మహాపూర్ణాహుతితో వైభవంగా ముగిశాయి. పవిత్రోత్సవాల చివరి రోజైన శనివారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆగమోక్తంగా నిర్వహించారు. ఉదయం 10.40 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శాస్త్రోక్తంగా మహాపూర్ణాహుతి, శాంతి హోమం, కుంభప్రోక్షణ, నివేదన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిభావంతో చక్రస్నానం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శ్రీకృష్ణ స్వామి ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారితో పాటు శ్రీకృష్ణస్వామివారు, శ్రీసుంద రరాజస్వామివారు, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌కు శాస్త్రోక్తంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. అనంతరం శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌ను పల్లకీపై మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా వద్మపుష్కరిణి వద్దకు తీసుకెళ్లి శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. మాడ వీధుల్లో అమ్మవారి వైభవోత్సవం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీకృష్ణస్వామివారు, శ్రీసుందరరాజస్వామివారు, శ్రీ పద్మావతి అమ్మవారు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. పవిత్రోత్సవాల ముగింపు



సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో అలరారగా, అమ్మవారి అనుగ్రహాన్ని పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, జేఈవో డా. ఎ. శరత్, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్లు మునిచెంగల్రాయలు, రమేష్, సురేష్, శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చలవతి, లక్ష్మీకాంతం, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



తొండూరు గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కలకలం

-రాత్రి భోజనం వికటించి 18 మంది విద్యార్థినులకు తీవ్ర అస్వస్థత

-వాంతులు,విరోచనాలతో తొండూరు పీహెచ్‌సీకి తరలింపు

-విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడ

-ఆర్డీవో చిన్నయ్య

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 26:

పులివెందుల అర్బన్ వైఎస్సార్ కడప జిల్లా తొండూరు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. పాఠశాలలో 7,8,9 తరగతులు చదువుతున్న విద్యార్థినులు శుక్రవారం రాత్రి భోజనం చేసిన తర్వాత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.శనివారం తెల్లవారుజాము నుంచి వారికి కడుపునొప్పి, వాంతులు,విరోచనాలు ప్రారంభం కావడంతో పాఠశాల సిబ్బంది వెంటనే అప్రమత్తమై 18 మంది విద్యార్థినులను తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ఆసుపత్రికి చేరిన విద్యార్థినులకు వైద్యులు వెంటనే అత్యవసర చికిత్స ప్రారంభించి సెలైన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందించారు.ప్రస్తుతం విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పులివెందుల ఆర్డీవో చిన్నయ్య ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, రాత్రి ఎగ్గ కర్రీ (గుడ్డు కూర) తిన్న తర్వాత ఈ సమస్య తలెత్తినట్లు విద్యార్థినులు చెప్పారని వెల్లడించారు. ఉదయమే వంట పాత్రలను శుభ్రం చేయడంతో ఆహార నమూనాలు సేకరించలేకపోయామని చెప్పారు.విద్యార్థినుల తల్లిదండ్రులకు సమాచారం అందించామని,పిల్లలు పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణలోనే ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు.



ప్రత్యేక ప్రతిభావంతులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి .టీటీడీ సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనందరాజు

తిరుపతి కదిలించే వార్త 26 సెప్టెంబర్

తిరుపతిలో టీటీడీ పరిపాలన భవనం లో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఐదుగురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలతో సత్కారం ప్రత్యేక ప్రతిభావంతులు తమలోని ప్రతిభను గుర్తించి, నైపుణ్యాలను మరింతగా పెంపొందించుకుని ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణించాలని టీటీడీ సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనందరాజు కోరారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ప్రాంగణంలోని పాత అన్నప్రసాద భవనంలో శనివారం ప్రపంచ బధిరుల దినోత్సవం, అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆనందరాజు మాట్లాడుతూ, ప్రత్యేక ప్రతిభావంతులకు సమాజంలో సముచిత గౌరవం, అవకాశాలు కల్పించేందుకు టీటీడీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తమ ప్రతిభను సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని సూచించారు. టీటీడీ యాజమాన్యం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. స్వీ బధిరుల ఉన్నత పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ, ప్రత్యేక ప్రతిభావంతులు వట్టుదల, ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్య, ఉద్యోగం, క్రీడలు, కళలు తదితర రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

-ఐదుగురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలతో సత్కారం

అనంతరం విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన ఐదుగురు ప్రత్యేక ప్రతిభావంతులైన టీటీడీ ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. సంకేత భాష A--Z పోస్టర్లను ఆవిష్కరించారు.అంతకుముందు టీటీడీ పరిపాలనా భవనం ప్రధాన ద్వారం నుంచి సమావేశ మందిరం వరకు ప్రత్యేక ప్రతిభావంతులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎంప్లాయీస్ బ్యాంక్ డైరెక్టర్ మహేష్, టీటీడీ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సునీల్ కుమార్, స్టేట్ అడ్వైజర్ లక్ష్మీసంసింహులు, టీటీడీలో విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రతిభావంతులైన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వందేళ్లుగా ధర్మవరం కళా, సాంస్కృతిక రంగానికి 'కళాజ్యోతి'

-శతాబ్దం పూర్తి చేసుకున్న ధర్మవరం 'కళాజ్యోతి'.. గర్వకారణం.... మంత్రి సత్యకుమార్ యాదవ్

-శత వార్షికోత్సవ వేడుకల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 26:--

ధర్మవరం పట్టణంలో శతాబ్ద కాలంగా సాహిత్యం, కళలు, సంగీతం, నాటకం, నృత్యం, క్రీడలకు వేదికగా నిలిచిన ఇ.సి.ఆర్.ఆర్. సరస్వతి నిలయం--కళాజ్యోతి సంస్థ శత వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. 1926లో ఎడ్వర్డ్ అనే ఆంగ్లేయ అధికారి చిన్న రీడింగ్ రూమ్‌గా ప్రారంభించిన ఈ సంస్థ అనంతరం గ్రంథాలయంగా రూపుదిద్దుకుని, వేలాది పుస్తకాలు, దినపత్రికలు, వార, మాస పత్రికలను అందుబాటులోకి తెచ్చింది. చదరంగం, టెన్నిస్, షటిల్ వంటి క్రీడలకు కూడా వేదికగా నిలిచింది. 1973లో 'కళాజ్యోతి' సంస్థ ఏర్పడి కళావేదిక ద్వారా పట్టణ ప్రజలకు సాహిత్య, సంగీత, నాటక, నృత్య కార్యక్రమాలను అందించింది. అనంతరం ఇ.సి.ఆర్.ఆర్. సరస్వతి నిలయంతో కలిసి ఒకే సంస్థగా ఏర్పడి 'కళాజ్యోతి'గా ప్రత్యేక గుర్తింపు పొందింది. ధర్మవరం రామకృష్ణమాచార్యుల వర్ధంతి కార్యక్రమాలు, ఘంటసాల జయంతి, వర్ధంతి వేడుకలు, సురభి నాటక ప్రదర్శనలు వంటి అనేక కార్యక్రమాలకు కళాజ్యోతి వేదికగా నిలిచిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు పేర్కొన్నారు. ఒక చిన్న రీడింగ్ రూమ్‌గా ప్రారంభమై నేడు ధర్మవరం పట్టణానికి ఒక ల్యాండ్‌మార్క్‌గా నిలవడం సంస్థ ఘనతకు నిదర్శనమన్నారు. 1926 నుంచి 2026 వరకు సంస్థ అభివృద్ధికి కృషి చేసిన పాలకవర్గాలు, సభ్యులు, కళాకారులు, సాహితీవేత్తలను మంత్రి అభినందించారు. వందేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని శత వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ధర్మవరం పట్టణానికి గర్వకారణమన్నారు.





ధర్మవరం చెరువును అద్భుతమైన లేక్‌ఫ్రంట్‌గా అభివృద్ధి చేస్తాం

-ప్రకృతి ధర్మవరానికి అందించిన వరం.. ధర్మవరం చెరువు
-ఒడియార్ నిర్మించిన చెరువుకు ఆధునిక హంగులు.. అద్భుతమైన లేక్‌ఫ్రంట్‌గా తీర్చిదిద్దుతాం
-ఆక్రమణలు, మురుగునీటి నుంచి చెరువుకు విముక్తి
-విముక్తి కల్పించి లేక్‌ఫ్రంట్‌గా చేసి ధర్మవరం చెరువుకు పూర్వ వైభవం తెస్తాం
-చెరువును కాపాడుకుంటూనే అద్భుతమైన లేక్‌ఫ్రంట్‌గా అభివృద్ధి
-డీపీఆర్ పూర్తయ్యాక కేంద్ర నిధుల సాధనకు అడుగులు
-రూ.100--150 కోట్లతో లేక్‌ఫ్రంట్ అభివృద్ధి.. కేంద్ర నిధుల కోసం ప్రయత్నం చేస్తాం.
-ఎన్‌పీఏ విజయవాడ సహకారంతో సమగ్ర మాస్టర్ ప్లాన్.. కేంద్రం 'అర్బన్ ఛాలెంజ్'లో నిధులు సాధించే ప్రయత్నం చేస్తాం. మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 26:--

ధర్మవరం పట్టణానికి ప్రకృతి ప్రసాదించిన వరం ధర్మవరం చెరువని, దాని చారిత్రక, సహజ స్వరూపాన్ని కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించడంతో పాటు పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేలా చెరువును అభివృద్ధి చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ) విజయవాడ బృందంతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

-చెరువు నిర్మాణంలో ఒడియార్ కీలక పాత్ర.. చరిత్రను భావితరాలకు అందించాలి..

ధర్మవరం చెరువు నిర్మాణంలో ఒడియార్ కీలక పాత్ర పోషించిన చారిత్రక నేపథ్యాన్ని గుర్తు చేస్తూ, అటువంటి మహనీయుల సేవలు, ధర్మవరం నిర్మాణానికి వారు చేసిన కృషి భావితరాలకు తెలియాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. భవిష్యత్‌లో లేక్‌ఫ్రంట్‌లో చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి ప్రత్యేక స్థానం కల్పించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ధర్మవరం చరిత్రకు సంబంధించిన ప్రముఖులు, సాహితీవేత్తలు, క్రీడాకారులు, చేనేత రంగానికి సేవలందించిన ప్రముఖుల వివరాలను ప్రజలకు పరిచయం చేసేలా ప్రత్యేక థీమ్ ప్రాంతాలను ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు.

-ఆక్రమణలు, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం..

దశాబ్దాలుగా చెరువు మురుగునీటితో కలుషితమవుతూ, ఆక్రమణలు మరియు నిర్లక్ష్యం కారణంగా తన సహజ స్వరూపాన్ని కోల్పోతున్న పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. చెరువును ఆక్రమణల నుంచి పరిరక్షించడం, మురుగునీరు చెరువులోకి చేరకుండా అడ్డుకోవడం, నీటిని శుద్ధి చేసి చెరువును పరిశుభ్రమైన నీటి సరస్సుగా తీర్చిదిద్దడం ఈ ప్రణాళికలో ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.

-16 కిలోమీటర్ల వాక్‌వే.. వాకింగ్, జాగింగ్, సైకిల్ ట్రాక్‌లు...



ధర్మవరం పట్టణ ప్రజలకు వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, విహారం, క్రీడలకు తగిన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో చెరువు చుట్టూ వాక్‌వేలు, జాగింగ్ ట్రాక్‌లు, సైకిల్ ట్రాక్‌లు, వచ్చదనం, కూర్చునే ప్రదేశాలు, లైటింగ్, వ్యూయింగ్ పాయింట్లు తదితర సదుపాయాలను కల్పించేలా ప్రణాళిక రూపొందించామని మంత్రి తెలిపారు. మొత్తం 16 కిలోమీటర్ల మేర వాక్‌వే అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన ఉందన్నారు. పట్టణాన్ని ఆనుకుని ఉన్న సుమారు 3.5 కిలోమీటర్ల ప్రాంతాన్ని ప్రాధాన్యతగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఎస్‌పీఏ ప్రతిపాదనలో పాదచారులు, సైక్లిస్టులకు ప్రత్యేక మార్గాలు, గ్రీన్ బఫర్, సీటింగ్, లైటింగ్, భద్రతా రైలింగ్ వంటి అంశాలు ఉన్నాయి.

-ఏడు ప్రాంతాల్లో ప్రత్యేక అభివృద్ధి.. యాంఫిథియేటర్, బోటింగ్‌కు అవకాశం..

చెరువు వరిధిలో ఏడు ప్రాంతాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో ప్రాంతానికి ప్రత్యేక థీమ్‌తో యాంఫిథియేటర్, ఫుడ్ స్టాల్స్, యువత, కుటుంబాలు, పిల్లలు, వృద్ధులు సేదతీరే ప్రదేశాలు, బోటింగ్, ప్యాడ్లింగ్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. పిల్లల కోసం పార్క్, బోటింగ్ డెక్స్, పార్కింగ్, టాయిలెట్లు వంటి సదుపాయాలు కూడా ప్రతిపాదనలో ఉన్నాయి.

-మహిళలు, వృద్ధులు, పిల్లలకు సురక్షితమైన ఆహ్లాదకర వాతావరణం...

ప్రజల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. సాయంత్రం వేళల్లో మహిళలు, యువత, వృద్ధులు కూడా స్వేచ్ఛగా వినియోగించుకునేలా తగిన లైటింగ్, భద్రతా ఏర్పాట్లు, నీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగులు సైతం వినియోగించుకునేలా ర్యాంపులు, హ్యాండ్‌రైల్స్, టాక్టైల్ పేవింగ్, వీల్‌చైర్‌కు అనుకూలమైన సదుపాయాలను కూడా ప్రణాళికలో పొందుపరిచారు.

-ధర్మవరం చేనేత, స్థానిక కళలకు ప్రాచుర్యం...

ధర్మవరం చేనేతకు ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు, నిమ్మలకుంట తోలుబొమ్మలు, కుమ్మరి కళలు, ఇతర స్థానిక కళలు, ఉత్పత్తులకు కూడా ప్రాచుర్యం కల్పించేలా లేక్‌ఫ్రంట్‌ను ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. స్థానిక కళాకారులు, చేతివృత్తిదారులకు అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



-సహజ స్వరూపాన్ని కాపాడుతూ.. బ్లూ--గ్రీన్ ల్యాండ్‌స్కేవ్...

ధర్మవరం చెరువు సహజ స్వరూపాన్ని దెబ్బతీయకుండా, స్థానిక మొక్కలు, పచ్చదనం, ప్రకృతి వాతావరణాన్ని కాపాడుతూ అభివృద్ధి చేయడమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. బ్లూ--గ్రీన్ ల్యాండ్‌స్కేవ్ ద్వారా నీడ, పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా ప్రతిపాదనలు రూపొందించారు.

-ఎస్‌పీఏ విజయవాడతో సమగ్ర ప్రణాళిక...

ఎస్‌పీఏ విజయవాడ బృందం ఇప్పటికే రెండుసార్లు ధర్మవరం చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర ప్రణాళిక రూపొందించిందని మంత్రి తెలిపారు. చెరువు అంచులు, నీటి పరిస్థితి, ప్రజల వినియోగం, ప్రకృతి స్వరూపం తదితర అంశాలను పరిశీలించి ఈ ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు.

-అర్బన్ ఛాలెంజ్ ద్వారా కేంద్ర నిధుల సాధనకు ప్రయత్నం...

లేక్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, డీపీఆర్ పూర్తయిన అనంతరం కేంద్ర ప్రభుత్వం 'అర్బన్ ఛాలెంజ్' విధానంలో నిధులు సాధించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి తెలిపారు. ప్రాథమికంగా ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు ఉండే అవకాశం ఉందని, తుది డీపీఆర్‌లో పూర్తి అంచనా ఖరారవుతుందని చెప్పారు.

-వికసిత్ ధర్మవరం'లో ప్రజల భాగస్వామ్యం...

ధర్మవరం అభివృద్ధిని కోరుకునే ప్రముఖులు, మేధావులు, నిపుణులు, స్థానిక కళాకారులు, వివిధ రంగాల ప్రతినిధులను భాగస్వాములను చేసి వారి సలహాలు, సూచనలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ధర్మవరం పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దడంతో పాటు, చేనేత, స్థానిక కళలు, వారసత్వానికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలన్నదే లక్ష్యమన్నారు. ధర్మవరం చెరువు కేవలం ఒక నీటి వనరు కాదు.. ధర్మవరం చరిత్రకు, ప్రకృతికి, చేనేతకు, స్థానిక సంస్కృతికి ప్రతీకగా నిలిచే వారసత్వ సంపద. దాన్ని కాపాడుకుంటూనే భావితరాలకు అందించేలా, ప్రస్తుత తరాలకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేలా లేక్‌ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడమే లక్ష్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ) సిబ్బంది, ఈ.ఈ సాయి కృష్ణ, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

వినాయక సాగర్ ను పరిశీలించిన కమిషనర్ ఎం.జయకృష్ణ



కదిలించే వార్త 26 సెప్టెంబర్

తిరుపతి లో నగరంలోని వినాయక సాగర్ ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. వినాయక చవితి నిమజ్జనాల అనంతరం సాగర్ లో పేరుకుపోయిన విగ్రహ శకలాలు, పూల దండలు, ప్లాస్టిక్ వ్యర్థాలను కమిషనర్ పరిశీలించారు. సాగర్ ను యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయాలని, నీటి నాణ్యతను కాపాడాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో అక్కడ వాకింగ్ కు వచ్చే వాకర్స్ కమిషనర్ ను కలిసి, సాగర్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ వరికరాలు పాడైపోయాయని, వాటిని మరమ్మతు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్, వెంటనే జిమ్ పరికరాలను పరిశీలించి మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు.కమిషనర్ వెంట డీఈ రమణ మరియు సిబ్బంది ఉన్నారు.

తిరుపతి నగరపాలక ఎన్నికలకు ముందడుగు: 304 పోలింగ్ కేంద్రాల ముసాయిదా, 66 వార్డుల ఓటర్ల జాబితా ప్రచురణ కమిషనర్



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 26 సెప్టెంబర్

తిరుపతి నగరపాలక సంస్థ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ ఎం.జయకృష్ణ అధ్యక్షతన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిసిపి దేవి కుమారి పాల్గొన్నారు. సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, త్వరలో జరగబోయే ఎన్నికల కోసం 304 పోలింగ్ కేంద్రాలతో ముసాయిదా జాబితా సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ బూతులపై ఏమైనా అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఉంటే తెలపాలని పార్టీలను కోరారు. మరోవైపు, పురపాలక పరిపాలన శాఖ సంచాలకుల Circular Roc.13021/201/2026/Elec-1-3-2, తేదీ 22.09.2026 ప్రకారం 66 వార్డులకు సంబంధించిన ఎస్.టి./ ఎస్.సి./ మహిళా ఓ బి.సి. ల వార్డు వారీ ఓటర్ల జాబితాలను గురువారం 26.09.2026 న నగరపాలక కార్యాలయంలో ప్రచురించారు. ఈ జాబితాలు ప్రజల పరిశీలన కోసం నగరపాలక కార్యాలయ నోటీసు బోర్డు, ఆర్డీఓ, తహసీల్దార్ (తిరుపతి అర్బన్) కార్యాలయాల బోర్డుల్లో, సంబంధిత వార్డుల నోటీసు బోర్డుల్లో అందుబాటులో ఉంచారు. ప్రజలు తమ వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే 27.09.2026 మరియు 28.09.2026 తేదీల్లో లిఖితపూర్వకంగా నగరపాలక కార్యాలయానికి తెలియజేయాలని కమిషనర్ తెలియజేశారు.

మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్‌వాడీ ఉత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్







-అంగన్‌వాడీ ఉత్సవం కార్యకర్తలు, ఆశా వర్కర్లను సత్కరించి అభినందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
-అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్ల సేవలు సమాజానికి ఆదర్శం
-వారి సేవలను గుర్తించి గౌరవించడం మనందరి బాధ్యత... మంత్రి సత్యకుమార్ యాదవ్
-సేవ చేసే చేతులకు సమాజం గౌరవం ఇవ్వాలి
-అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సేవలు అమూల్యం.... మంత్రి సత్యకుమార్ యాదవ్
-అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సేవలకు గౌరవ వందనం
-వారి సేవలను సమాజానికి చాటడమే అంగన్‌వాడీ ఉత్సవం.... మంత్రి సత్యకుమార్ యాదవ్
-14.03 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు.. 8.98 కోట్ల మంది లబ్ధిదారులకు.... మంత్రి సత్యకుమార్ యాదవ్
-పోషణ్ భీ పఢాయీ భీ తో ప్రారంభ విద్యకు మరింత ప్రాధాన్యం.... మంత్రి సత్యకుమార్ యాదవ్
-అంగన్‌వాడీ అంటే పౌష్టికాహార కేంద్రం మాత్రమే కాదు
-చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేసే కేంద్రాలు.... మంత్రి సత్యకుమార్ యాదవ్

బత్తలపల్లి, కదిలించే వార్త, సెప్టెంబరు 26:--

సమాజంలో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా చిన్నారులు, తల్లులు, కుటుంబాల ఆరోగ్యం, పోషణ కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఆశా వర్కర్ల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు. బత్తలపల్లి పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్‌వాడీ ఉత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఆశా వర్కర్లను శాలువాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ..... అంగన్‌వాడీ ఉత్సవం ఎందుకు నిర్వహిస్తున్నామో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సాధారణంగా జరిగే సంబరాలకు భిన్నంగా సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారని తెలిపారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 17 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగానే అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలను గౌరవించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సాధారణంగా నాయకుల పుట్టినరోజులు, విజయాల సందర్భంగా సంబరాలు చేసుకోవడం చూస్తుంటాం. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాత్రం తన 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని సంబరాలుగా కాకుండా సేవా కార్యక్రమాలుగా నిర్వహించాలని సూచించారు. తాను ప్రధానమంత్రి కంటే ప్రధాన సేవకుడిని అనే భావనతో ప్రజలకు సేవ చేయాలని ఎప్పుడూ చెబుతారు అని మంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదల సంక్షేమం, మహిళల గౌరవం, ఆరోగ్యం, గృహాలు, మౌలిక వసతులు, విద్య, ఉపాధి తదితర రంగాల్లో అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయని మంత్రి తెలిపారు. పేద కుటుంబాలకు గృహాలు, ముద్ర రుణాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు. ఇవన్నీ కేవలం ప్రభుత్వ పథకాలుగా కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న కార్యక్రమాలుగా మంత్రి పేర్కొన్నారు.

- అంటే కేవలం పౌష్టికాహారం అందించే కేంద్రం కాదు...

అంగన్‌వాడీ కేంద్రాల గురించి సమాజంలో ఇంకా పూర్తి స్థాయిలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రం అంటే పిల్లలను తీసుకురావడం, పౌష్టికాహారం అందించడం మాత్రమే కాదు. చిన్నారులకు ప్రాథమిక విద్య, ప్రారంభ బాల్య సంరక్షణ, వారి ఎదుగుదల, పోషణ, ఆరోగ్య పరిరక్షణతో పాటు తల్లిదండ్రులకు పోషణ, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించే ముఖ్యమైన కేంద్రాలు అని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 14.03 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు సుమారు 8.98 కోట్ల మంది నమోదైన లబ్ధిదారులకు సేవలు అందిస్తున్నాయని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ గణాంకాలు చెబుతున్నాయి. పిల్లలకు పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, పోషణ--ఆరోగ్య అవగాహన, టీకాలు, ఆరోగ్య పరీక్షలు, అవసరమైన వారికి రిఫరల్ సేవలు అంగన్‌వాడీ వ్యవస్థ ద్వారా అందుతున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలకు ప్రతిరోజూ సేవలందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు చిన్నవి కావు. వారి సేవలను సమాజానికి తెలియజేసి, వారిపట్ల గౌరవాన్ని పెంచడం మన బాధ్యత అని మంత్రి అన్నారు.

-ఆశా వర్కర్ల సేవలు కూడా అమూల్యం....

అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతికూల పరిస్థితుల్లో పనిచేస్తున్న ఆశా వర్కర్ల సేవలను కూడా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం వనిచేస్తూ, తమ ఆరోగ్యం గురించి కూడా పట్టించుకోకుండా సేవలందించే ఆశా వర్కర్లపై ఎంతటి బాధ్యత ఉందో ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మరింతగా తెలుసుకున్నాను. గ్రామస్థాయిలో ఆరోగ్య వ్యవస్థకు వారు కీలకమైన వారధిగా వనిచేస్తున్నారు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఆశా వర్కర్లు చేస్తున్న సేవలను కేవలం ఒకరోజు సన్మానంతో ముగించకుండా వారి సేవలను సామాజిక మాధ్యమాలు, ప్రజా కార్యక్రమాల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఒక్కో కార్యకర్త, ఒక్కో హెల్పర్, ఒక్కో ఆశా వర్కర్ చేస్తున్న సేవను సమాజానికి పరిచయం చేసి వారిపట్ల మరింత గౌరవభావం కలిగేలా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.

-వారి దగ్గరకే వెళ్లి గౌరవించాలన్నదే అసలు ఉద్దేశం...

అంగన్‌వాడీ మిలన్ కార్యక్రమం అసలు ఉద్దేశం అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి అక్కడే కార్యకర్తలు, హెల్పర్లు, ఆశా వర్కర్లను సన్మానించి, వారితో మాట్లాడి వారి సమస్యలు, సాధకబాధకాలు తెలుసుకోవడమేనని మంత్రి వివరించారు. అయితే బత్తలపల్లిలో ఎక్కువ మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఆశా వర్కర్లు ఒకచోట కలిసి తనను కలిసే అవకాశం కల్పించిన నిర్వాహకులను మంత్రి అభినందించారు. అందరి దగ్గరకు వ్యక్తిగతంగా వెళ్లి సన్మానించలేకపోయినా, ఇంతమందిని ఒకచోటకు తీసుకొచ్చి కలిసే అవకాశం కల్పించినందుకు నిర్వాహకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు అని అన్నారు.

-నక్షమ్ అంగన్‌వాడీలుగా అభివృద్ధి....

అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆధునికంగా, బలోపేతంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం నక్షమ్ అంగన్‌వాడీ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా 2 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలను నక్షమ్ అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ఆమోదం లభించగా, 2026 జూలై నాటికి 1.29 లక్షల కేంద్రాలు నక్షమ్ అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ అయినట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. చిన్న చిన్న భవనాల్లోనే అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగకుండా, వాటికి ప్రత్యేక గుర్తింపు, మెరుగైన వసతులు, పిల్లలకు అనుకూలమైన వాతావరణం కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోంది అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. అంగన్‌వాడీ సేవల్లో పోషణతో పాటు బాలల ప్రారంభ విద్యకు కూడా ప్రాధాన్యత పెరుగుతోందని, పోషణ్ భీ పఢాయీ భీ వంటి కార్యక్రమాల ద్వారా చిన్నారుల ప్రారంభ అభ్యాసాన్ని బలోపేతం చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ సమాచారం వెల్లడిస్తోందని మంత్రి తెలిపారు.

-సేవ చేస్తున్న వారి సేవలను గుర్తించడం సమాజ బాధ్యత....

సమాజంలో ముందుండి పనిచేసే వారికి మాత్రమే కాకుండా, ప్రజల మధ్య నిశ్శబ్దంగా సేవలు చేస్తున్న వారిని కూడా గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు చేస్తున్న సేవలను సమాజానికి తెలియజేయాలి. వారి సేవలకు గౌరవం దక్కేలా చూడాలి. ఈ కార్యక్రమం ఒకరోజుతో ముగిసేది కాదు. ఇకపై ఎక్కడికి వెళ్లినా, అవకాశం వచ్చిన ప్రతిసారీ వీరు చేస్తున్న సేవల గురించి మాట్లాడుతూనే ఉంటాం అని సత్యకుమార్ యాదవ్ అన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా సేవ చేస్తున్న అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలను గుర్తించి గౌరవించడం ద్వారా సేవ చేసే చేతులకు సమాజం అండగా నిలవాలి, సేవ చేసే వారికి గౌరవం పెరగాలి అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే అంగన్‌వాడీ ఉత్సవం ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ సుష్మా, స్టేట్ మహిళా మోర్చా కార్యదర్శి కోటి సుధా, బీజేపీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ కునిగిరి నీలకంఠ, సత్య సాయి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జగ్గా నాగరత్న, బిజెపి బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, బత్తలపల్లి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కే లక్ష్మి, బత్తలపల్లి సిడిపిఓ సరస్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమల వైభవంగా పౌర్ణమి గరుడ సేవ





తిరుమల కదిలించే వార్త 26 సెప్టెంబర్

తిరుమలలో పౌర్ణమి గరుడసేవ శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల మధ్య చినుకులు కురుస్తూ గరుడ వాహనంపై శ్రీ మలయప్ప స్వామిని దర్శించుకునేందుకు భక్తులు మాడవీధి గ్యాలరీలను ఆక్రమించారు. శ్రీ పెద్ద జీయర్ స్వామి, తిరుమల హెచ్‌హెచ్ శ్రీ చిన్న జీయర్ స్వామి, అడిషనల్ ఇఓ సిహెచ్. వెంకయ్య చౌదరి, సివిఎస్‌వో మురళీకృష్ణ ఎస్ వి బి సి చైర్మన్ శ్రీధర్ వర్మ టీటీడీ బోర్డ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో కూటమి విజయానికి సమష్టిగా కృషి చేయాలి...మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి

- మున్సిపల్ ఎన్నికలపై చిత్తూరు జిల్లాలో కూటమి నేతలకు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి దిశానిర్దేశం.





రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 26

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో కూటమి నేతలతో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండివల్లి రాంప్రసాద్ రెడ్డి సమావేశమయ్యారు. ఎన్నికల్లో కూటమి నేతలు, కార్యకర్తలు సమన్వయంతో , ఐక్యంగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జగన్మోహన్, గాలి భాను ప్రకాష్, కె.మురళీమోహన్, జనసేన ఎమ్మెల్యే బాలరాజు, స్థానిక సంస్థల తెదేపా ఇన్చార్జి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా తెదేపా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, జోసల్ ఇంచార్జి దామచర్ల సత్య, , భాజాపా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు , మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు

మదనపల్లి రోడ్డు కృష్ణాపురం లో వినాయకుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి కదిలించి వార్త సెప్టెంబర్ 26

వినాయకుని వారోత్సవాల్లో భాగంగా రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డు కృష్ణాపురంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు ముఖ్య అతిథిగా హాజరై విఘ్నేశ్వర స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు సుగవాసి ప్రసాద్ బాబు గారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విఘ్నేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సమృద్ధలతో జీవించాలని ఆకాంక్షించారు.

అన్నిజిల్లాల్లో కరువు పరిస్థితులపై సమగ్ర పరిశీలన చేయాలి.

-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్యజిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి.

రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 26



రాష్ట్రంలోని కోస్తా ప్రాంతంలో కొన్ని జిల్లాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా వరద పరిస్థితులు ఏర్పడ్డాయని, పంటలకు నష్టం వాటిల్లిందని వార్తలు వస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి తెలిపారు.అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి తన సహచరులతో కలిసి మాట్లాడుతూ రెండు, మూడు జిల్లాల్లో వర్షాలు కురిసినంత మాత్రాన రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో కరువు పరిస్థితులు లేవని ప్రభుత్వం భావించకూడదని స్పష్టంచేశారు.రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికీ వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రంగారెడ్డి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అన్ని జిల్లాల్లో కరువు పరిస్థితులపై సమగ్రంగా పరిశీలన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక కరువు బృందాలను ఏర్పాటుచేసి క్షేత్రస్థాయిలో వర్యటింపజేయాలని, ఆయా ప్రాంతాల్లో పంటల పరిస్థితి, వర్షపాతం, పంట నష్టం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అంచనా వేయాలని కోరారు.రైతులకు జరిగిన పంటనష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్ర రైతు సంఘం ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి ఆర్ డి ఒ కు కరువు పరిస్థితులపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని రైతులకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రామాపురం మండల రైతు సంఘం అధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి షబ్బీర్‌భాష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరం విజయవంతం







పుట్టపర్తి కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ జర్నలిస్టు లకు మరియు వారి కుటుంబ సభ్యులకు సత్యసాయి జిల్లా కేంద్రంలో దాదాపు పొద్దుల సంఖ్యలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన కార్యక్రమం దిగ్విజయంగా ముగిసినది ఎందుకు ముఖ్య అతిథులుగా వైద్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు జూప్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఐఏఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్డిఎం ఉ హెచ్ఓ తో పాటుగా అనంతపురం జూప్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర యాదవ్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు వలు జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ఉపలక్ష్మీ మాట్లాడుతూ జర్నలిజం లో పనిచేసినటువంటి జర్నలిస్టులు అందరూ కూడా వారి కుటుంబాన్ని వారి ఆరోగ్యాన్ని విస్మరిస్తూ నిరంతరం మూర్తి ధర్మంలో నిమగ్నమవడం వల్ల జర్నలిస్టు ఆరోగ్యము మరియు వారి కుటుంబ పరిస్థితి చాలా దిగజారిన పరిస్థితి ఏర్పడిపోతుందని ఇందుకు సంబంధించిన పలు వ్యాధుల పైన వైద్య పరీక్షలు మరియు వైద్యానికి సంబంధించిన కార్యక్రమం ఏర్పాటు చేసినటువంటి సత్య కుమార్ యాదవ్ ని అభినందిస్తూ ఇంకా నిరంతర వృత్తి ధర్మంలో తన ప్రాణాలు కోల్పోతున్నటువంటి జర్నలిస్టు కుటుంబాలు పరిస్థితి దయనీయంగా మారుతోందని కనుక ప్రతి జర్నలిస్టులు వారి యొక్క హెల్త్ కార్డులు, కేంద్ర ప్రభుత్వం అందించేటువంటి వైద్య సేవ పథకాలు అప్లై చేసి ఉండాలని జర్నలిస్టులకు సూచించారు ఇప్పటికి కూడా జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల విషయంలోనూ మరియు వృత్తి ధర్మంలో ఉన్నటువంటి పెన్షన్ మరియు పత్రికా యాజమాన్యం శాలరీ విషయంలో నిరంతరం అన్యాయంకు గురవుతున్నారని ఒక క్రమశిక్షణ కలిగినటువంటి విధానాలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు ఈ సందర్భంగా మంత్రి సత్తి కుమార్ యాదవ్ మాట్లాడుతూ దశాబ్దం కాలం క్రితం జర్నలిస్టులు చాలా తక్కువ సంఖ్యలో ఉండేవారిని నేటి పరిస్థితులు లక్షల్లో చేరడం వల్ల వారిని గుర్తించడం చాలా కష్టతరంగా ఉందని అందుకని ప్రభుత్వం ఇచ్చేటువంటి గుర్తింపు కార్డు అక్రిడేషన్ ప్రతి ఒక్కరు కూడా ఉండాలని వాటి ద్వారా ఉచిత వైద్యము, విద్య ఇంటి పట్టా గృహ నిర్మాణము వంటివి కనిపించడం సాధ్యమవుతుందని అలాగే గౌరవనీయులు లక్ష్మణ్ సూచన మేరకు ప్రతి ఒక్క జర్నలిస్టులు కూడా ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని మంత్రి సత్తి కుమారు జర్నలిస్టులకు తెలిపారు. సత్యసాయి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలో ఇంటి పట్టాల విషయం పైన ఖాళీ స్థలాలు సేకరణకై రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని ఈరోజు మెగా వైద్య శిబిరం ఏర్పాటుకు జర్నలిస్టుల యొక్క ఆరోగ్య విషయాల పట్ల సానుకూలంగా ఉండడం డి ఎం అండ్ హెచ్ ఓ, వైద్యాధికారులతో సంప్రదించి ఈ మెగా వైద్య శిబిరానికి సహకరించినట్లు కలెక్టర్ తెలియజేశారు అనంతపురం సత్యసాయి జిల్లాలు ఇంటి విచ్చేసినటువంటి జర్నలిస్టులు అందరూ కూడా ఆర్తో న్యూరో మరియు ఈఎన్టి స్త్రీలకు అన్ని రకాలైనటువంటి వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య పరీక్షలు అనంతపురం వారికి రిపోర్టును కూడా ఇవ్వడం జరిగింది జర్నలిస్టులు, వైద్యనాథ్యం సంబంధించిన టాబ్లెట్స్ మరియు సూచనలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో జర్నలిస్టులు కుటుంబ సభ్యులు పాల్గొని , మొత్తం 185 మంది జర్నలిస్ట్ కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించారు వారిలో పురుషులు 110 మంది స్త్రీలు 75 మంది క్యాన్సర్ వ్యాధికి సంబంధించి 31 మంది మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు.

రైతులకు అవసరం మేర విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు అందజేస్తాం.. పరిటాల సునీత

-రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు 70 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు

-ఎన్.ఎన్ గేట్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ

-ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీలో రాజకీయాలకు తావు లేదన్న ఎమ్మెల్యే సునీత

-డిసెంబర్ నెలలోపు 300 ట్రాన్స్ ఫార్మర్లు ఇస్తాం.. సీజీఎం సంపత్ కుమార్

-80 శాతం సబ్సిడీతో ఉలవల పంపిణీ

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

రైతులకు అవసరం మేర విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు రాజకీయాలకు అతీతంగా అందజేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండలం, నాగసముద్రం గేట్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో శనివారం విద్యుత్ శాఖ సిజిఎం సంపత్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే పరిటాల సునీత రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు అందజేశారు. మొత్తం 25 మంది రైతులకు ఈ ట్రాన్స్ ఫార్మర్లు అందాయి. రామగిరి మండల రైతులకు 20 ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేశామని, ఒకటి రెండు రోజుల్లో కనగానపల్లి మండల రైతులకు కూడా 25 ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తామని, విద్యుత్ సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు అందజేసినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ సీజీఎం సంపత్ కుమార్ మన అనంతపురం జిల్లా వాసి కావడం సంతోషకరమని,



జిల్లా పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న ఆయన ఎప్పుడు అడిగినా ట్రాన్స్ఫార్మర్ల మంజూరుపై సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. నియోజకవర్గానికి ప్రస్తుతం 300 ట్రాన్స్ఫార్మర్లు అవసరమని, అలాగే వేపకుంట, ఆలమూరు, దాదులూరు, న్యామద్దల వంటి ప్రాంతాలలో నాలుగు కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీజీఎంను కోరారు. కాంట్రాక్టర్ల ద్వారా విద్యుత్ స్తంభాలు నాటినప్పటికీ లైనింగ్ పనులు సరిగా జరగడం లేదన్నారు. దీనిపై విద్యుత్ శాఖ సీజీఎం సంపత్ కుమార్ గారు స్పందిస్తూ.. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు రాబోయే డిసెంబర్ నెల లోపు నియోజకవర్గానికి 300 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అందజేస్తామని హామీ ఇచ్చారు.

-80 శాతం సబ్సిడీతో ఉలవల పంపిణీ

చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు ఎమ్మెల్యే సునీత 80 శాతం సబ్సిడీతో ఉలవలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



మండలంలోని 10 రైతు భరోసా కేంద్రాల ద్వారా మొత్తం 150 క్వింటాళ్ల సబ్సిడీ ఉలవలను రైతులకు అందజేశారు. ఒక్కొక్క రైతుకు 10 కేజీల చొప్పున ఈ పంపిణీ జరిగింది. 10 కేజీల ఉలవల అసలు ధర 740 రూపాయలు కాగా, ప్రభుత్వం 592 రూపాయలను సబ్సిడీగా భరిస్తోంది. దీంతో రైతులు కేవలం 148 రూపాయలు మాత్రమే చెల్లించి ఈ విత్తనాలను పొందుతున్నారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

-మెడికల్ పీజీలో జాతీయ స్థాయి ర్యాంకర్ నవీన్‌కు ఎమ్మెల్యే అభినందనలు

రామగిరి మండలం పేరూరు గ్రామానికి చెందిన బెస్త జనార్దన్ కుమారుడు బెస్త నవీన్ మెడికల్ పీజీ ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో 9వేల ర్యాంక్ సాధించి.. ఉచిత మెడికల్ పీజీ సీటును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటాపురంలోని నివాసంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను నవీన్‌ను, ఆయన కుటుంబ సభ్యులు కలిశారు. నవీన్ తో పాటు వారి తల్లిదండ్రులకు శాలువా కప్పి ఘనంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో ఇలాంటి ప్రతిభ కనబరచడం గర్వకారణమని ఆమె అభినందించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో రాజకీయాలు చేస్తే సహించం

-రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక

-చెన్నేకొత్తపల్లిలో "సేవా సంకల్ప్ అభియాన్ -- ఆంగన్ కా ఉత్సవ్" లో పాల్గొన్న రాప్తాడు ఎమ్మెల్యే

-అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలన.. నిబ్బందికి సూచనలు చేసిన సునీత

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

అంగన్వాడీ కేంద్రాలు కేవలం ఆహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా.. పిల్లల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, మానసిక--శారీరక అభివృద్ధికి పునాది వేసే కేంద్రాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో నిర్వహించిన సేవా సంకల్ప్ అభియాన్ -- ఆంగన్ కా ఉత్సవ్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు యూనిఫామ్ చీరలు, అంగన్వాడీ సెంటర్ల పిల్లల కొరకు ప్రభుత్వం నుండి వచ్చిన ప్లేట్లు, గ్లాసులు మరియు పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఖాళీగా ఉన్న అంగన్వాడీ సెంటర్లలో నూతనంగా ఎంపిక చేసిన హెల్పర్స్ కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. గతంలో మౌలిక సౌకర్యాలు లేక ఇబ్బంది పడేవారమని, సునీతమ్మ చొరవ తీసుకున్న తర్వాతే ప్రాజెక్టు



కార్యాలయంతో పాటు ప్రతి అంగన్వాడీ సెంటర్ లో మౌలిక సదుపాయాలు కల్పించారని, అసెంబ్లీలో తమ గౌరవాన్ని పెంచేలా మాట్లాడారని అంగన్వాడీ కార్యకర్తలు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తమ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని కోరగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలు, గర్భిణీలు, బాలింతలతో ఆమె మమేకమయ్యారు. "మన అంగన్వాడీ -- మన బాధ్యత.. మన పిల్లల ఆరోగ్యం -- మనందరి బాధ్యత" అనే సందేశంతో ప్రతి కుటుంబం అంగన్వాడీ కేంద్రాల సేవల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 3మండలాల అంగన్వాడీ



కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. చిన్నపిల్లలకు మొదటి ముద్ద తినిపించి, తినడం నేర్పించేది, 'అ ఆ'లు దిద్దించి అక్షరాల వైపు నడిపించేది అంగన్వాడీలేనన్నారు. వారంతా పిల్లలను ఒక తల్లి లాగా చూసుకుంటారని కొనియాడారు. లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సేవలు, పథకాలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. గతంలో అంగన్వాడీలకు వేతనాలు పెంచి, వారి సమస్యలను పరిష్కరించింది ఒక్క టిడిపి ప్రభుత్వమేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే, కొందరు అంగన్వాడీ కేంద్రాల్లో రాజకీయాలు చేస్తూ, రాజకీయాలు మాట్లాడుతున్నారని.. ఇలాంటివి సరైనది కాదని, కేంద్రాల్లో రాజకీయాలు చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు.

గ్రామస్థులు, పెద్దల సహకారంతో కుదుర్వమ్మ గిరి ప్రదక్షిణను ప్రసిద్ధి చెందేలా చూద్దాం..ఎమ్మెల్యే అమిలినేని



-ఘనంగా కుందుర్పమ్మ(శివపురి) 11వ హరిత గిరిప్రదక్షిణ ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని

-పదేళ్లు అందరం కష్టపడితే అభివృద్ధి సాధ్యమవుతుంది..

-చెట్లు అనేవి ప్రతి ఒక్కరికి అత్యవసరం

-అభివృద్ధి చెందే వరకు మీకు తోడుగా ఉంటా

-రాబోయే మూడు లేదా నాలుగేళ్లలో రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గం మారుతుంది

-పారశాలలు, రోడ్లు, పరిశ్రమలతో పాటు బీటీపీ పూర్తి చేసి నీళ్లు తీసుకువచ్చి సస్యశ్యామలం చేస్తాం

కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

గ్రామస్థులు, గ్రామ పెద్దలు, హరిత ప్రేమికులు, వర్యావరణ పరిరక్షకులతో కలసి ఆంధ్రా అరుణాచలం కుందుర్పమ్మ (శివపురి) గిరి ప్రదక్షిణను మరింత అభివృద్ధి చేసుకుని దేశంలో పేరుగాంచేలా తయారు చేసుకుందామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు కుందుర్పి మండల కేంద్రంలోని కుందుర్పమ్మ(శివపురి) 11వ హరిత గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథులుగా పాల్గొనగ అతిథులుగా కర్నూలు రేంజ్ హోమ్ గార్డ్ ఎస్పీ హనుమంతు, ప్రకృతి ప్రేమికుడు భాస్కర్ నాయుడు, లెనిన్ బాబు, ఎన్నారై డాక్టర్ మాధవి, కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొని 11వ హరిత గిరి ప్రదక్షిణను జ్యోతి వెలిగించి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ పదేళ్ల పాటు అందరం కష్టపడితే మన నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి చెందుతుందని, ప్రతి వ్యక్తికి చెట్టు అనేది చాలా అవసరమని అలాంటి చెట్లను ప్రతి ఒక్కరు నాటి వాటిని రక్షించాలని, అలాగే ఈ గిరి ప్రదక్షిణను అందరం కలసి ముందుకు తీసుకెలితే మన



నియోజకవర్గానికి కూడా పేరు వస్తుందని, గిరి ప్రదక్షిణ జరిగే కొండ చుట్టూ ఎలా అభివృద్ధి చేయాలో కమిటీ సభ్యులు పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుందామని, మన కుందుర్పి మండలంలో అనేకమైన శివాలయాలు, అమ్మవారి ఆలయాలు ఉన్నాయని ప్రతి ఆలయంలో కూడా నిత్య పూజలు చేసేందుకు పూజారులు ఉండటంతో భక్తి భావం ఎక్కువగా ఉందన్నారు..మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పార్టీలకు అతీతంగా కలసి పనిచేస్తేనే సాధ్యమవుతుందని, కుందుర్పమ్మ ఆలయం చుట్టు ప్రహారి గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని, నాకు వచ్చే వేతనం ఇప్పటి వరకు వాడుకోలేదని అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగిస్తానని తెలిపారు..2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు సంబంధించి సరైన రికార్డ్స్ లేకపోవడం, కనీసం వాటిని సరి చేయకపోవడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు సంబందించిన వాటిని సరి చేసి రైతులకు పరిహారం వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందుకోసమే రెండేళ్ల సమయం పట్టిందని కానీ మా ముఖ్యమంత్రి ఇప్పటికే ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశారని వచ్చే 2028 మార్చి నాటికి బీటీపీ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని తెలిపారని, అక్టోబర్ 2న మదనపల్లెలో మన దశ, దిశా మారబోయే రోజని ఆరోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా హార్టికల్చర్ నిధుల ద్వారా వివిధ అభివృద్ధి పథకాలు ప్రారంభం కాబోతున్నాయని హార్టికల్చర్ నిధులను కేంద్ర ప్రభుత్వం 40 వేలకోట్లు ఇస్తుంటే ప్రపంచ బ్యాంకు ద్వారా 60 వేలకోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ కోసం ఖర్చు చేస్తారని తెలిపారు..గిరి ప్రదక్షిణ కోసం ఎమ్మెల్యే





అమిలినేని సురేంద్ర బాబు 25,000 రూపాయలను అందజేశారు.


డాక్టర్ అంబికా వీక్షిత్ జన్మదిన వేడుకలు వృద్ధులు, వికలాంగులకు అన్నదానం శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తనయుడు, అంబికా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అంబికా వీక్షిత్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా వృద్ధులు, వికలాంగులకు అన్నదానం చేపట్టారు. శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సమాజంలోని పేదలు, వృద్ధులు, వికలాంగులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు కార్యక్రమంలో పాల్గొని వృద్ధులు, వికలాంగులకు అన్నదానం చేశారు. సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పలువురు









బాలాజీ ఫార్మసీ కళాశాలలో ఘనంగా ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం

అనంతపురం, విద్య, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

అనంతపురం: శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలోని బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని నేడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ఫార్మసీ రంగ నిపుణులు ఉత్సాహంగా పాల్గొని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ఫార్మసిస్టుల పాత్ర, బాధ్యతలు, ఔషధాల సురక్షిత వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఔషధాలను వైద్యులు, అర్హత కలిగిన ఆరోగ్య నిపుణుల సూచనల మేరకే వినియోగించాలని, స్వీయ వైద్యం వల్ల కలిగే అనర్థాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు ప్రజలకు వివరించారు. మందుల సరైన మోతాదు, సమయపాలన, నిల్వ విధానం, గడువు తేదీల పరిశీలన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఔషధాల వంపిణీకే పరిమితం కాకుండా రోగులకు సరైన మార్గదర్శకత్వం అందించడం, మందుల సురక్షిత వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రజారోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావడం వంటి కీలక బాధ్యతలను ఫార్మసిస్టులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ ఆధునిక వైద్య వ్యవస్థలో ఫార్మసిస్టుల సేవలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. వైద్యులు, రోగుల మధ్య ఔషధ సంబంధిత సమాచారాన్ని సమర్థంగా అందించే ఆరోగ్య నిపుణులుగా ఫార్మసిస్టులు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారని తెలిపారు. ఫార్మసీ విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ఔషధ పరిశోధన, క్లినికల్ ఫార్మసీ, ఫార్మకోవిజిలెన్స్, నాణ్యత నియంత్రణ, ఔషధ తయారీ వంటి ఆధునిక రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకొని సమాజానికి ఉపయోగపడే నిపుణులుగా ఎదగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టులు కీలక భాగస్వాములని తెలిపారు. ఔషధాలపై ప్రజలకు సరైన సమాచారం అందించడం, మందుల దుర్వినియోగాన్ని నివారించడం, రోగులకు అవసరమైన సూచనలు అందించడం ఫార్మసిస్టుల సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మారుతున్న వైద్య, ఔషధ రంగానికి అనుగుణంగా విద్యార్థులు నిరంతరం తమ పరిజ్ఞానాన్ని, పరిశోధనా దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, వ్యాసరచన, అవగాహన కార్యక్రమాలు తదితర పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు సామాజిక బాధ్యత, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అధ్యాపకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రత్యేక అధికారి డా. శ్రీనివాసులు రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. రాజవర్ధన్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల వద్దకే వైద్య సేవలు మంత్రి సత్య కుమార్ యాదవ్...











అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వారి నిధుల నుండి రూ. 75 లక్షల వ్యయంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన విశ్రాంతి భవనాన్ని ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని లాంచనంగా ప్రారంభించారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి, జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఓలేటి రత్నమయ్య, కోనంకి గంగారాం, వెంకటరమణ, మిద్దెల నరసింహులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మల్లేశ్వరి, ఆర్ ఎం ఓ లు డా . సుధారాణి, డా. హేమలత, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. విజయశ్రీ, ఏ .ఓ. మల్లికార్జున రెడ్డి, మాజీ మేయర్ స్వరూప ఆసుపత్రిలోని వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు వైద్య సిబ్బంది, వలువురు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సేవా తత్పరత భావంతో కృషిచేసి తన నిధుల నుండి విశ్రాంతి భవనాన్ని నిర్మించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని ఆసుపత్రిలో అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. ముఖ్యంగా వివిధ హోదాల్లో ఖాళీగా ఉండే ఉద్యోగాలను భర్తీ చేయటకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఆసుపత్రిలో అనేక ప్రాంతాల నుండి రోగులు వైద్య చికిత్సల కోసం వస్తుంటారని వారి సహాయకుల కోసం నిర్మించిన ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా 550 బెడ్లకు పైగా రోగులు వస్తుంటారని, ఇతర జిల్లాల కంటే అధిక సంఖ్యలో ఈ ఆసుపత్రికి బెడ్లు పెంచవలసిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రిలో వివిధ స్థాయిలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నాడు –నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులన్నీ అసంపూర్తిగా మిగిలిపోయాయని కేవలం కేవలం జీవోలు ఇచ్చారని స్పష్టత లేని కారణంగా వైద్య ఆరోగ్యశాఖలో అభివృద్ధి పనులు పూర్తి కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 756 కోట్ల రూపాయలను మౌలిక సదుపాయాల కల్పన కోసం సహకారం అందిస్తున్నదని అన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై ఐ వి ఆర్ ఎస్ సర్వేలో 78 శాతం వరకు ప్రజల నుండి స్పందన సత్ఫలితాలు ఇస్తున్నట్లు తెలిపారు. అనంతపురంలో క్యాన్సర్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆసుపత్రుల్లో వైద్యులు ఇతర సిబ్బంది బాధ్యత యుతంగా తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడు లేని విధంగాప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల పట్ల ప్రజలకు విశ్వాసం కలుగుతున్నదని మారుమూల ప్రాంతాల్లో సైతం వైద్యులు తమ విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది జనాభాను తమ కుటుంబ సభ్యులతో సమానంగా జవాబుదారి తనంతో వైద్య శాఖ సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రుల అభివృద్ధికి ప్రజలు, దాతలు తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సంజీవిని కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్రజలకు 42 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. నిన్నటి రోజున ధర్మవరంలో అనంతపురం మరియు శ్రీ సత్య సాయి జిల్లాలకు సంబంధించి 71 ఆరోగ్య రకాలను ప్రారంభించడం జరిగిందని రూ. 3వేలు నుంచి రూ 5వేలు వరకు ఖర్చయ్యే డయాబెటిస్, కిడ్నీ, కాలేయ, రక్త తదితర పరీక్షలు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు. అంతేగాక రాష్ట్రంలోని రెండువేల పైగా ఆసుపత్రులలో సమన్వయకర్తలను నియమించడం జరిగిందని రోగులకు వైద్య సేవ అందించడంలో భాగంగా ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలతో కలిసి ఆసువత్రి వైద్యులు అపాయింట్మెంట్ మార్గ నిర్దేశం చేయడంతో పాటు చికిత్స అనంతరం మందుల వాడకం ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తారని మంత్రి తెలిపారు. పరీక్షలు పూర్తయిన 48 గంటల్లోపు రిపోర్ట్ను ఫోన్ వాట్సాప్ కు పంపడం జరుగుతుందని ఆరోగ్య సమస్య గుర్తిస్తే రిపోర్టు ఇచ్చి వదిలేయకుండా అవసరమైన అవైద్య సేవలు అందించేలా తదుపరిచార్యులు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 933 ఆరోగ్య రథాలను ఏర్పాటు చేస్తున్నామని డిసెంబర్ 10 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ట్రయిల్ రన్ నిర్వహించి జనవరి 1 నుంచి ఆరోగ్య రథాలను సంజీవినితో అనుసంధానం చేసి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని మంత్రి సత్య కుమార్ తెలిపారు. మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం.ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ... ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో తొలుత అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మెరుగైన వైద్య సేవలు మరింతగా అందించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులకు వసతి ఏర్పాటుకు తన నిధుల నుండి రూ.75 లక్షల వ్యయంతో నిర్మించడం జరిగిందన్నారు. అనంతపురం ఆస్పత్రి అభివృద్ధికి అవసరమైన మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోది నేతృత్వంలో– 2047 వికసి భారత్ లక్ష్యాల్లో భాగంగా వైద్య రంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు మాత్రమే కాకుండా చికిత్స కాలమంతా మానసిక మరియు లాజిస్టికల్ మద్దతును అందించే వారి సహాయకులకు కూడా సేవలు అందుతున్నట్లు తెలిపారు. తరచుగా ఈ సహాయకులకు సరైన ఆశ్రయం లేదా సౌకర్యాలు లేకుండా బహిరంగ ప్రదేశాలలో కారిడార్లలో లేదా ఆసుపత్రి ప్రాంగణంలో మరియు చుట్టుపక్కల వేచి ఉండాల్సిన దుస్థితిని ప్రజల ద్వారా గుర్తించి వారి అభ్యర్థన మేరకు ఈ సౌకర్యాన్ని కలిగించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వర్షాకాలం వేసవి సమయాల్లో ఎక్కువ కాలం ఆసుపత్రిలో ఉన్నప్పుడు సహాయకులు వేచి ఉండే సమయంలో లేదా విశ్రాంతి తీసుకునేటప్పుడు వారికి సురక్షితమైన పరిశుభ్రమైన మరియు క్రమబద్ధమైన వాతావరణాన్ని అందించడమే ఈ సౌకర్యం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. ఈ వసతి విశ్రాంతి భవనంలో మహిళలకు పురుషులకు వేరువేరుగా విభాగాలు ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. అంతే గాక ఇలాంటి సముదాయాలు ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను ప్రతిబింబిస్తుందని ఎంపీ తెలిపారు. ఈ భవన నిర్మాణంలో భాగస్వాములైన దాతలకు ఎంపీ కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో రోగులకు సరిపడే విధంగా బెడ్లు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారాలతో ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరుస్తామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా అనేక ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నట్లు పేర్కొన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని ప్రభుత్వం ద్వారా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ అధిక శాతం మంజూరు అయిందని అలాగే కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర అభివృద్ధికి అనేక విధాలుగా సహకరిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రికి సంబంధించి పెండింగ్ లో ఉన్న అన్ని పనులను, సమస్యలను వరిష్కరించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ను ఎంపీ ప్రత్యేకంగా కోరారు. అలాగే సి ఎస్ ఆర్ నిధులతో పాటు ఎంపీ లాడ్స్ ద్వారా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం వైద్య శాఖలో వివిధ స్థాయిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పలువురు మంత్రాన్ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.

రెజోనియా కంపెనీ టోల్ ఫ్రీ నెంబర్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

- రైతుల అనుమానాల నివృత్తికి ప్రత్యేక హాట్లైన్..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

జిల్లాలో భారీ ఎత్తున ప్రారంభమైన విద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించి రైతులకు ఎటువంటి అపోహలు లేకుండా ప్రత్యేకంగా టోల్ ఫ్రీనెంబర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలోని విద్యుత్ ఉత్పత్తిని వివిధ ప్రాంతాలలోని గ్రిడ్లకు అనుసంధానించేందుకు హైపవర్ ట్రాన్స్మిషన్ లైన్ నిర్మాణం సాగుతోంది. ఈ పనులను రెజోనియా కంపెనీ చేవట్టగా, సదరు కంపెనీతో రైతులు తమతమ సందేహాలను నేరుగా కంపెనీతో చర్చించే విధంగా ఒక హాట్లైన్ టోల్ ఫ్రీనెంబర్ని ఏర్పాటు చేశారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో హాట్లైన్ టోల్ ఫ్రీ నెంబర్ని (1800 309 4401) రెజోనియా కంపెనీ ప్రతినిధులతో కలసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాలా వరకు ట్రాన్స్మిషన్ టవర్ నిర్మాణాలు సాగుతున్న ప్రాంతాల్లోని రైతులు వివిధ సందేహాలతో సతమతమవుతున్నారని, వారి సందేహాలు నివృత్తి కోసం ఈ హాట్లైన్ టోల్ ఫ్రీ నెంబర్ ఎంతో దోహదపడుతుందన్నారు. హాట్లైన్ నెంబర్ వల్ల మధ్యలో ఎటువంటి దళారులు లేకుండా నేరుగా రైతులు సదరు కంపెనీతో మాట్లాడేందుకు వీలవుతుందన్నారు. ఇదొక మంచి పరిణామమన్నారు. అనంతపురం జిల్లాలో, రాయలసీమ జిల్లాలలో రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్స్ కి చాలా అవకాశాలు ఉన్నాయని, చాలావరకు ట్రాన్స్మిషన్ లైన్స్ బాగా ముందుకు వచ్చినట్లయితేనే సోలార్, విండ్, బ్యాటరీ స్టోరేజ్ అన్నీ కూడా జిల్లాలో ఇంకా పెంచడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా రెజోనియా ప్రాజెక్టు హెడ్ గిరిప్రసాద్ మాట్లాడుతూ కర్నాటక నుంచి అనంతపురం జిల్లా మీదుగా కడపజిల్లా సీకే దిన్నెవరకు తమ ట్రాన్స్మిషన్ లైను పనులు సాగుతున్నాయని మా కంపెనీ పరిధిలో దాదాపు 40 వేలమంది వరకు రైతులు ఉంటారని, వారికి ఉపయోగపడే రీతిలో ఈ టోల్ ఫ్రీ నెంబర్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ నెంబర్ సోమవారం నుంచి శుక్రవారం వరకు పనిదినాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందన్నారు. రైతులు తమకు ఎటువంటి అపోహలు ఉన్నా ఈ నెంబర్కి కాల్ చేసి తమతమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. – ఈ కార్యక్రమంలో ఆర్ఓడబ్ల్యు మేనేజర్ వినోద్, సీఎస్ఆర్ మేనేజర్ కృతిక లక్ష్మి, ఎక్స్క్యూజన్ మేనేజర్ జైకుమార్, రెజోనియా కంపెనీ ప్రతినిధి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సు

-మారెడ్డి లతారెడ్డి





పులివెందుల, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

పులివెందుల మున్సిపాలిటీ వరిధిలోని న్యాక్ బిల్డింగ్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విస్తాలో పులివెందుల, లింగాల మండలాలకు సంబంధించి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కడప జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా,జిల్లా ఉన్నతస్థాయి అధికారులు, ఆధ్వర్యంలో, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో జరిగిన ఈ సదస్సులో ప్రజల నుంచి రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి , పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , మద్దూరు వెంకట్రామిరెడ్డి , రాష్ట్ర ఉర్దు ఉ హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాష పాల్గొని రైతుల సమస్యలను తెలుసుకున్నారు.

-ప్రజలకు అందుబాటులో గ్రీవెన్స్ కార్యక్రమం

రెవెన్యూ సదస్సు అనంతరం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ముఖ్యంగా భూ సమస్యలు, రెవెన్యూ రికార్డులు, వట్టాలు తదితర అంశాలకు సంబంధించి ప్రజలు తమ సమస్యలను జిల్లా ఉన్నతాధికారులకు వివరించారు. అధికారులు ప్రజలు అందించిన వినతులను అక్కడికక్కడే పరిశీలించి, సంబంధిత రికార్డులను పరిశీలించిన అనంతరం కొన్ని భూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. పరిష్కారానికి మరింత పరిశీలన అవసరమైన సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు అప్పగించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైన సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం పొందేలా ఉపయోగపడింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పోలీస్ సిబ్బంది సంబంధిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

హైకోర్టు న్యాయమూర్తి కి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :



జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన గౌరవ హైకోర్టు న్యాయమూర్తి మరియు ఉమ్మడి జిల్లాఅడ్మిని స్ట్రేటివ్ జడ్జి బి. ఎస్. భానుమతి మరియు జస్టిస్ సురేష్ రెడ్డి హైకోర్టు న్యాయమూర్తి వారిని శని వారం సాయంత్రం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు , మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జడ్జి సత్యవాణి, ప్రోటోకాల్ జడ్జి పావని గారు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ బాధితులకు సత్వర న్యాయం.

-దాడులు జరిగితే బాధ్యులపై కేసులు పరిహారం వెంటనే అందించాలి.

-ప్రతినెలా సివిల్ రైట్స్ డే: కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు.

కళ్యాణదుర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 26:



కళ్యాణ్ దుర్గం రెవిన్యూ డివిజన్లో ఎస్సీ ఎస్టీ వర్గాలపై ఎలాంటి దాడులు అఘాయిత్యాలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కళ్యాణ దుర్గం ఆర్డీవో వసంతబాబు ఆదేశించారు. ఒకవేళ దాడులు జరిగిన పక్షంలో బాధ్యులపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారాన్ని ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన అందించాలని స్పష్టం చేశారు. ఎస్సీ ఎస్టీల హక్కుల పరిరక్షణలో అధికారులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. శనివారం ఆర్డిఓ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్డిఓ అధ్యక్షతన సబ్ డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాన్యువల్ స్కావెంజర్స్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. డివిజన్లో ఎస్సీ ఎస్టీ వర్గాలపై నమోదైన కేసులు వాటి దర్యాప్తు బాధితులకు అందుతున్న న్యాయ సహాయం పరిహారం తదితర అంశాలపై సమీక్షించారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని కేసుల పురోగతిని ఆర్డీవోకు వివరించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలపై దాడులు వివక్ష, హక్కుల ఉల్లంఘన వంటి ఘటనలను అధికారులు తీవ్రంగా పరిగణించాలని అన్నారు. బాధితులు పోలీస్, రెవిన్యూ, సాంఘిక సంక్షేమ శాఖల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా శాఖల మధ్య సమన్వయముతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కేసులో నమోదు నుంచి పరిహారం అందే వరకు ప్రతి దశను అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.. ప్రతినెల సివిల్ రైట్స్ డే ఎస్సీ ఎస్టీల హక్కుల పరిరక్షణకు సంబంధించి అవగాహన కల్పించడంతోపాటు వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రతినెల చివరి తేదీన సివిల్ సిటీ నిర్వహించాలని ఆర్డిఓ ఆదేశించారు. రెవిన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ శాఖ లతో పాటు మండల స్థాయి అధికారులు సమన్వయంతో నిర్వహించాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిల్డిఓ అనముల్లా, ఎంపీడీవో ధనుంజయనాథ్, ఎస్డబ్ల్యూఓ రామ్మోహన్ డివిఎంసి సభ్యులు మోహన్, రామాంజనేయులు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామచంద్రుడు ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఐసిడిఎస్ శాఖపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :





అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ (ఐసిడిఎస్)పై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అంగన్వాడీ సేవల అమలు, పోషకాహార పంపిణీ, పోస్టుల భర్తీ మరియు పిల్లల హాజరు తీరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రోస్టర్ సమర్పించని సీడీపీవోలపై తక్షణమే ఛార్జ్ మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. గత సమావేశపు అంశాలపై తగిన యాక్షన్ టేకన్ రిపోర్ట్ సమర్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కంబదూరు ప్రాజెక్టులో ఎస్ఎన్పీ (శ్రీచీ) పంపిణీ 95 శాతంతో చివరి స్థానంలో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల అలస్యంపై తగిన ఆధారాలతో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, ప్రతీ ప్రాజెక్టు 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అనంతపురం రూరల్ మరియు కనేకల్ తదితర ప్రాంతాలలో 3 నుండి 6 సంవత్సరాల పిల్లల ప్రీ–స్కూల్ హాజరు శాతం మెరుగుపడాలని ఆదేశించారు. పిల్లలు రాని పక్షంలో అంగన్వాడీ వర్కర్లు మరియు సూపర్వైజర్లు వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, ఫోన్ / వీడియో కాల్స్ ద్వారా నిత్యం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. తీవ్ర పోషకాహార లోపం (Severe Stunted & Underweight) ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాయదుర్గం, డి.హీరేహళ్ తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేక కేసులపై సమీక్ష జరిపి తగిన వైద్య సేవలు అందించాలన్నారు. అన్ని ప్రాజెక్టుల్లోనూ పనులు మెరుగుపడాలని, నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖావరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సిడిపిఓలు, సూపర్వైజర్ల వనితీరు మరింత మెరుగుపడాలన్నారు. చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సరైన సమయానికి ఇవ్వాలన్నారు. టేక్ హోమ్ రేషన్ పంపిణీలో వెనుకబడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉత్సవ్ కు సంబంధించిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. – ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి సాజిదాబేగం, డిఈఓ అయూబ్ హుస్సేన్, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిఎంహెచ్ఓ డా.కె. వెంకటేశ్వర్లు, సిడిపిఓలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో నూతన న్యాయస్థానాల డిజిటల్ ప్రారంభోత్సవం





కదిరి, కదిలించే వార్త, సెప్టెంబర్ 26:

కదిరిలో నూతనంగా ఏర్పాటు చేసిన II & III అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయస్థానాల డిజిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జస్టిస్ లిసా గిల్ డిజిటల్ విధానంలో నూతన న్యాయస్థానాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, అనంతపురము జిల్లా పరిపాలనా న్యాయమూర్తి గౌరవ శ్రీమతి జస్టిస్ బి.ఎస్. భానుమతి, హైకోర్టు న్యాయమూర్తులు గౌరవ శ్రీ జస్టిస్ కె. సురేష్ రెడ్డి, గౌరవ శ్రీ జస్టిస్ చల్లా గునరంజన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ హాజరై నూతన న్యాయస్థానాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌరవ హైకోర్టు న్యాయమూర్తులకు నిమ్మలకుంట ప్రసిద్ధ తోలుబొమ్మలాట కళారూపాలతో రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. నిమ్మలకుంట తోలుబొమ్మలాట కళ శ్రీ సత్యసాయి జిల్లా సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కదిరిలో అదనపు న్యాయస్థానాల ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి రానున్నాయి. నూతన న్యాయస్థానాల ద్వారా కేసుల పరిష్కార ప్రక్రియకు మరింత సౌలభ్యం కలగనుంది. ఈ కార్యక్రమంలో అనంతపురము జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావు, కదిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. లోకేశ్వర రెడ్డి, న్యాయవాదులు, న్యాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు దేశసేవలో అవకాశాలు.. ఉచిత శిక్షణకు శ్రీకారం

-ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న యువతకు సువర్ణావకాశం

-ప్రతి ఏడాది 100 మందికి ఉచిత శిక్షణ అందించేలా చర్యలు....

మంత్రి సత్యకుమార్ యాదవ్



ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 26:--

దేశ రక్షణ, ప్రజాసేవ రంగాల్లో ధర్మవరం యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో సంస్కృతి సేవా సమితి--ధర్మవరం, ఎస్వీ డిఫెన్స్ అకాడమీ--తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంత్రి సత్యకుమార్ యాదవ్ విడుదల చేశారు. ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ వంటి రక్షణ, భద్రతా రంగాల్లో ఉద్యోగాలు సాధించాలనే ఆసక్తి ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు ఆర్థిక ఇబ్బందులు శిక్షణకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. ప్రతిభ, ఆసక్తి, అర్హత ఉన్న యువతను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించడం ద్వారా దేశసేవ వైపు వారిని ప్రోత్సహించాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ధర్మవరం యువతకు గతంలోనూ ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ద్వారా శిక్షణ అందించగా, పలువురు ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ ఉద్యోగాల్లో అవకాశాలు సాధించారని మంత్రి తెలిపారు. ఇటీవల నిర్వహించిన అగ్నివీర్ అభ్యర్థుల పరీక్ష/ఎంపిక ప్రక్రియలో 236 మంది అభ్యర్థులు హాజరు కాగా, వారిలో 220 మంది ఎంపిక కావడం ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా యువతకు అందుతున్న మార్గదర్శకత్వానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఈ స్ఫూర్తిని మరింత విస్తరించేలా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన యువతలో ప్రతి సంవత్సరం 100 మందిని ఎంపిక చేసి వారికి ఉచితంగా శిక్షణ అందించే విధంగా ఎస్వీ డిఫెన్స్ అకాడమీతో అనుసంధానం చేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా అర్హత, ఆసక్తి ఉన్న యువతకు మంచి శిక్షణ అందించి, పోటీ పరీక్షలు, శారీరక దారుఢ్య పరీక్షలు, ఎంపిక ప్రక్రియలో మెరుగైన ప్రతిభ కనబరిచేలా వారిని సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, యువతకు స్ఫూర్తిదాత డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ధర్మవరంలో ఉచిత ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, దేశ రక్షణలో భాగస్వాములు కావాలనే ఆకాంక్ష ఉన్న యువతకు ఇటువంటి అవకాశాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ రంగాల్లో ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యం ఉన్న ధర్మవరం నియోజకవర్గ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. క్రమశిక్షణ, పట్టుదల, శారీరక దారుఢ్యం, దేశసేవ పట్ల నిబద్ధతతో ముందుకు సాగితే యువత తమ లక్ష్యాలను సాధించగలరని ఆయన పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న ప్రతి యువకుడికి ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం గురించి సమాచారం చేరేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: మల్లిఖార్జున -- 79982 56789 నరేంద్ర -- 94904 42576

ఈనెల 27 న ...స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ఉద్యోగులు తలపెట్టిన "చలో విజయవాడ"కు అనుమతి లేదు

- జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS*



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

అనుమతి లేని ర్యాలీలు, ధర్నాలు వంటి కార్యక్రమాలకు వెళ్లి ఇబ్బందులు తెచ్చుకోవద్దని... చలో విజయ వాడ" కార్యక్రమానికి వెళ్లకుండా సహకరించాలని విజ్ఞప్తి ప్రభుత్వ ఉత్తర్వులు, అధికారుల ఆదేశాలను ఉల్లంఘిస్తే నిబంధనల మేరకు చర్యలు తప్పవు.. స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నోషనల్ ఇంక్రిమెంట్లు, మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రయోజనాలు, ప్రమోషన్ అవకాశాలు, +ా చీశీ.11 రద్దు, తదితర డిమాండ్లతో ఈనెల 27 వ తేదీన చలో విజయవాడ పిలుపుతో విజయవాడలో ధర్నా చేస్తున్నట్లు సమాచారం ప్రభుత్వ ఉత్తర్వులు, అధికారుల ఆదేశాలను ఉల్లంఘించి అనుమతి లేని కార్యక్రమానికి వెళ్లే ఉద్యోగులపై నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈనేపథ్యంలో...స్వర్ణ గ్రామ మరియు స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, అనుమతి లేని చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం













-రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్


-ప్రజల సమస్యలపై పోలీసులు చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, వ్యవహరించాలి


-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన పాసింగ్ అవుట్ పెరేడ్'' ాCTPC ,S (CIVIL) బ్యాచ్ 2025-26 కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... పోలీస్ బాధ్యతలు చేపట్టే అభ్యర్థులు ఇప్పటివరకు విద్యావంతులుగా ఉండి నేటి నుంచి పోలీస్ సేవల్లోకి రావడం అభినందనీయమన్నారు. ఖాళీ యూనిఫార్మ్ అధికారంతో పాటు బాధ్యతను ఇచ్చిందని శిక్షణార్థులందరూ తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. పోలీసు బాస్ ఎవరు అంటే రోడ్డు మీద విధులు నిర్వహించే పోలీసు అని ప్రతిసారి గర్వంగా చెబుతుంటానన్నారు. రోడ్డు మీద కనిపించే ప్రభుత్వ ప్రతినిధులు మీరేననిమీ ప్రవర్తన ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. అన్ని ఉద్యోగాలకు వేళలు ఉంటాయని పోలీసులకు నిరంతరం బాధ్యత మాత్రమే ఉంటుందన్నారు. ప్రమాదాలకు ఎదురు వెళ్లి విధులు నిర్వహించేవారు పోలీసులు...పోలీసులు రక్షణ కల్పిస్తూ కాపలా కాస్తున్నారు కాబట్టే మనం వండుగలు చేసుకుంటూ హాయిగా నిద్రపోతున్నామన్నారు. ఎంతోమంది పోలీసులు త్యాగాలు చేయడం వల్ల నేడు సమాజం ప్రశాంతంగా ఉందన్నారు. పోలీసులను చూసి రౌడీలు భయపడాలని ప్రజలు ప్రతి యూనిఫార్మ్ వెనుక ఓ మంచి పోలీసు ఉన్నాడన్నది గుర్తించే విధంగా పోలీసులు సమాజానికి బాధ్యతగా సేవ చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ పెరిగిపోతుందని ప్రతి ఒక్కరు టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని నేరస్తులు మిమ్మల్ని చూసి భయపడేలా పనిచేయాలన్నారు. పోలీస్ లు నిరంతరం అప్డేట్ అవుతూ మానవత్వంతో బాధ్యతతో పనిచేసి మిమ్మల్ని ఈ స్థాయికి తీసుకురావడానికి కష్టపడిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. యూనిఫార్మ్ ఓ నమ్మకం, బాధ్యత ను కల్పిస్తుంది బాధితులకు నమ్మకం కల్పించే విధంగా మన ప్రాంతానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద బ్యాచ్ అనంతపురం నుంచి పాసింగ్ ఔట్ జరగడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మీరు ఇకనుంచి తమదైన శైలిలో విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలు పొందాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ.... తొమ్మిది నెలల పాటు శిక్షణను పూర్తి చేసుకుని విధుల్లోకి ప్రవేశిస్తున్న పోలీసులకు అభినందనలు తెలిపారు. నేటి నుంచి శిక్షణార్థులకు బాధ్యతలు ఉంటాయని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలన్నారు. పోలీసులుగా ఎంపికైన వారందరూ క్రమశిక్షణతో ఉన్నతాధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ మీకు మీ కుటుంబానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రజలు పోలీసుల నుంచి న్యాయం, భద్రత, మంచి సేవలను ఆశిస్తారని వారి ఆశయాలకు అనుగుణంగా మీరు వని చేయాలన్నారు. సమాజంలో జరుగుతున్న అన్ని వర్గాల ప్రజల సమస్యలపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు న్యాయం అందించే విధంగా విధులు నిర్వహించాలని, పోలీస్ వ్యవస్థపై ప్రజలకు ఉన్న అంచనాలను దృష్టిలో ఉంచుకుని అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఇండోర్, అవుట్ డోర్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు మొమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్ ,పిటిసి ప్రిన్సివల్ సుప్రజ, ట్రైనింగ్ ఆర్ఐలు, ట్రైనింగ్ ఆర్ఎస్ఐలు, ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, వీఐపీలు, పోలీసు అధికారులు మరియు నిబ్బంది, శిక్షణార్థుల కుటుంబ సభ్యులు, అసోసియేషన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.ా

జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం









-పుట్టపర్తిలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం

-రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాలతో నిర్వహణ

-జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు విస్తృత వైద్య సేవలు

-అగ్రగామి ఆసుపత్రుల నిపుణులైన వైద్యులచే ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ

పుట్టపర్తి, కదిలించే వార్త,సెప్టెంబర్,26:

నిరంతరం సమాజ హితం కోసం శ్రమిస్తూ, బిజీ జీవనశైలి కారణంగా స్వంత ఆరోగ్యాన్ని పక్కనపెట్టే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పుట్టపర్తిలోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. శనివారం ఉదయం గణేష్ సర్కిల్ లోని సాయి ఆరామం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గౌరవనీయులు సత్యకుమార్ యాదవ్ మరియు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గౌరవనీయులు శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ వైద్య శిబిరంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యులు మొత్తం 456 మంది పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందారు.

-అగ్రగామి వైద్య సంస్థల భాగస్వామ్యం

ఈ మెగా వైద్య శిబిరంలో దేశంలోనే పేరుగాంచిన ప్రముఖ వైద్య సంస్థల నుంచి నిపుణులైన వైద్య బృందాలు పాల్గొని జర్నలిస్టులకు సేవలు అందించాయి. వైదేహి హాస్పిటల్ (బెంగళూరు),స్విమ్స్ (SVIMS - తిరుపతి),బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రజ్ఞా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్,IMA (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) స్టేట్ అసోసియేషన్ మరియు ాూూూ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్యులు,సమగ్ర వైద్య పరీక్షలు -- గణాంకాలు వివిధ విభాగాలకు చెందిన సూపర్ స్పెషాలిటీ, స్పెషాలిటీ వైద్య నిపుణులు రోగులను క్షుణ్ణంగా పరిశీలించి ఉచితంగా మందులు, అవసరమైన వారికి తదుపరి చికిత్సపై తగిన సలహాలు అందించారు.

- శిబిరంలో నిర్వహించిన ముఖ్యమైన పరీక్షల వివరాలు...

జనరల్ మెడిసిన్ 106,ల్యాబ్ పరీక్షలు 128,క్యాన్సర్ స్క్రీనింగ్ 110, ఈక్యూజీ (ECG)78,కంటి పరీక్షలు 98,జనరల్ సర్జరీ 88,2ణ ఎకో 56, అస్థివంజర/ఎముకల వైద్యం 56,చర్మ వ్యాధుల వైద్యం 54,దంత వైద్యం 45,నరాల వైద్యం34,శ్వాసకోశ వైద్యం 32,క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత వస్తుత కాలంలో ప్రాణాంతకంగా మారుతున్న క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఈ శిబిరంలో ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ప్రజ్ఞా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ మరియు బసవతారకం ఆసుపత్రి నిపుణులు మొత్తం 110 మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, వ్యాధి నివారణ మరియు ముందస్తు జాగ్రత్తలపై మార్గదర్శకాలను అందించారు. అహర్నిశలూ వార్తల సేకరణలో నిమగ్నమయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, ప్రభుత్వం అందించే ఇటువంటి ఉచిత వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకుని నిరోగిగా జీవించాలని అధికారులు మరియు వైద్య నిపుణులు ఆకాంక్షించారు.



కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,డిఎంఅహెచ్ఓ ఫైరోజా బేగం,డిసిహెచ్ఎస్ కాంతి, మాజీ మంత్రి వల్లె రఘునాథ్ రెడ్డి,వైద్యులు,వైద్య ఆరోగ్య సిబ్బంది తధితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విస్తృతంగా 'వజ్ర ప్రహార్' కార్డన్ సెర్చ్ ఆపరేషన్











-జిల్లా వ్యాప్తంగా 349 ఇళ్లలో తనిఖీలు.. రికార్డులు సరిగా లేని 34 వాహనాలు స్వాధీనంలి

-515 మంది అనుమానితులకు కౌన్సెలింగ్.. పాత ఎన్‌డీపీఎస్ కేసుల నిందితులకు కౌన్సెలింగ్

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 26 :

అసాంఘిక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల వినియోగం, నేరాలకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు శనివారం జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 'వజ్ర ప్రహార్' కార్డన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లాలో మొత్తం 27 ప్రాంతాల్లో నిర్వహించిన కార్డన్ సెర్చ్‌లో పోలీసులు 349 ఇళ్లను తనిఖీ చేశారు. రికార్డులు సరిగా లేని 34 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మాదకద్రవ్యాల (NDPS) కేసుల్లో గతంలో నిందితులుగా ఉన్న ముగ్గురికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అలాగే 515 మంది అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం, ఇతర అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేందుకు ఇటువంటి విస్తృత తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయా పోలీసులు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ప్రజలకు సూచించారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710